Reg. No. 1118 315815 విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Thursday, 19-8-43 No. 118

ఖార్కావుకు నైరుతిదిక్కున జర్మనుల సంపూర్ణాపజయము

మాస్కో, ఆగస్టు 16:—

ఖార్కావు - పోల్టావా రైలుమార్గమును రష్యనుల బారినుండి సంరక్షించుకొను నిమిత్తం నిన్న జర్మనులు క్రొత్తగా లక్ష సేనను తెచ్చిరి. కాని వారికి ఇచ్చట సంపూర్ణమగు అపజయము తటస్థమైనది.

కడచిన 24 గంటలలో హిట్లరు ఖార్కావు క్రొత్తగా లక్ష జర్మను శాల్పలమున, ఇరవై టాంకు దళములను, రష్యనుల ఉప్పెనను నివారించునిమిత్తమై పంపెను. ఇవి శక్తి లోపము లేకుండ పోరాడినవి. ఖార్కావునుండి నైరుతిగానున్న పోల్టావాకుపోవుచున్న మార్గమును రష్యనుల పట్టునుండి తప్పించుటకుగాను నిరూపనసహాయముతో చాలా ప్రయత్నపడెను. జర్మనుల ఎక్కువసేనను ఇచ్చట ఎక్కువ సేనను జరియించుటకు యనుచున్నారు. కడచిన వారాలను దినములలో ఇచ్చట అపజయములనేవ వారికి నష్టమైనవి. ఖార్కావు పోల్టావా రైలుమార్గమును, ఖార్కావుకున్నిమైళ్ల కడమర నిన్న జరిగిన ఘోరయుద్ధం ఈనిర్ధారముగా పరిణమించెను. జర్మనుసైన్యం బలహీనమైన చిహ్నములు స్పష్టముగా కనిపించుచున్నవి. సోవియటులు విమాన దళములు రైలు మార్గము పై బాంబు పరంపరలు కురిపించుట చేత ఆ మార్గమును ఉపయోగించుటకు ఎచ్చటను శత్రువు పనికిరాకుండలేదు. అపజయముపాలైన వారి తేలుటలను శత్రువైనవారు, ఎచ్చటనుండి బయటకు వెళ్లిపోయి చేరుకొనిరి. నదిదాటివచ్చిన సోవియటుసేనకు జిమోవు పట్టణము స్వాధీనమయ్యెను.

ఖార్కావుకు పడమరగను నైరుతిదిశను ప్రతిగతులిల్లుండగా, వాయవ్యమునను చాలా స్థలములను శత్రువు ఖాళీచేయవలసి వచ్చెను. నగర సమీపమునను శత్రువుకు ఉత్సాహకారణములేవియూ కనుపించుటలేదు.

ఇజియుంవద్ద యుద్ధము

ఖార్కావు ప్రదేశమునకు ఆగ్నేయమున గల ఇజియం ప్రదేశమున సోవియటులకీ టాంకు సమూహములతో ఢ్వాయుతో ప్రారంభించిన దాడియొక్క తీవ్రత మాత్రమును తగ్గలేదని నేటి జర్మనుప్రకటన స్పష్టము చేయుచున్నది.

రష్యనుసేన బ్రియాన్స్కుకు 12 మైళ్లు

మాస్కోకంగ్ర దక్షిణభాగమున బ్రియాన్స్కుకు 12 మైళ్లదూరమువరకు రష్యనుసేన పురోగమించెను. ఉత్తరప్యాకు దక్షిణప్యాకు మధ్యగా పంపుటకల్గ బ్రియాన్స్కు ఆక్రమణము చాలా ప్రాధాన్యమైనదిగా పరిగణింపబడుచున్నది. శత్రువులాంకుదళముల తిరుగుదాడులు మట్లింపబడినవి. మరి 30 స్థానములను శత్రువు ఖాళీ చేయుట తటస్థించెను. బ్రియాన్స్కు నగరపక్షమునకై ఇంకా కనీసం 30 మైల మంది జర్మనులైన కడచిన 15 దినములలో తమ ప్రాణము లర్పించియుండిరి.

ఏకాండసుగు యుద్ధరంగం

బ్రియాన్స్కుకు ఉత్తరమున స్మాలెన్స్కు రంగములోని స్పాస్ డెమెన్స్కు నుండి, బ్రియాన్స్కుకు ఇంకను దక్షిణమునగల నెజిన్కు వరకుగల 100 మైళ్ల ప్రదేశము ఏకాండసుగు యుద్ధరంగముగా మారినది. బ్రియాన్స్కునుండి బయలుదేరు రైలుమార్గములన్నిటిని తాము వశపరచుకొని శత్రువుకు లేకుండ చేయుటే రష్యనులకు లక్ష్యము. ఉత్తరపుకొనను స్పాస్ డెమెన్స్కు ప్రదేశమునుండి బ్రియాన్స్కుకు ఉత్తరమున 40 మైళ్ల దూరమున గల కుర్స్కు వరకు రష్యనులు పట్టుకొనియున్నారు. దక్షిణమున బ్రియాన్స్కు-ఖార్కావు రైలుమార్గ మునకై సెంద్రు తోడ్పడెను. ఖార్కావు కౌంటాళ్ల రైలుమార్గముల కలయికవద్దనున్న కారణమున 6 మైళ్ల దూరమున వాల్కీ మీదుగా రష్యనుసేన జిమ్రాస్కు-బ్రియాన్స్కు నుండి ఉత్తర మార్గమును పట్టియున్నది.

నీపరున్నది రష్యను లక్ష్యము

దక్షిణమున ఖార్కావులో స్థిరపరచి నీపరునదిని చేరుకొనుట, ఉత్తరమున బ్రియాన్స్కు నుండి కీవ్ వరకును జర్మనులను వెనుకకు నెట్టివేయుట అనునవి నీపరునదిని చేరుకొనుట ఇదే రష్యనుల యుద్ధతంత్రము యొక్క ప్రధానలక్ష్యమని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వర్ణించుచున్నాడు. ఈ సంకల్పము కొనసాగునని వారి ధైర్యమున్నది. ఈ ప్రయత్నము ప్రారంభమైనదే గాని ఇంకను నిర్ణాయకమగు ఘట్టమునకు రాలేదు అందుకు ఇంకను కొంతకాలము పట్టవచ్చును.

బ్రిటిషుకోస్తానుంచి దండయాత్ర సన్నాహము

సిద్ధంగా వుండండి!

జర్మన్ ఆక్రమిత దేశాలకు మిత్రమండలి హెచ్చరిక

లండను, ఆగస్టు 18:—

జర్మను ఆక్రమిత దేశాల వారు త్వరలో జర్మనులపై తిరుగబడుటకు అన్నివిధాల్లో పూర్తి చేసికొని సిద్ధముగా నుండవలెనని మిత్రపక్షమందున్న అల్జియర్సు రేడియో నేటిరాత్రి ప్రబోధించెను.

ఇటలీదండయాత్రకు సర్వము సిద్ధమని ఐసెన్‌హోవర్ వార్త

క్విబెక్, ఆగస్టు 18:— గాషింగటనుకు పోస్టు ఆను అమెరికను పత్రిక క్విబెక్ సమావేశములకు కలుసు ఖలికములనుగురించి యిట్లు వ్రాసినది:—"మిత్రరీతులు త్వరలో యూరోపులో అడుగిడి ప్రతాపము చూపగలవు. పడమటి యూరోపులో శత్రువుపై వాయువ్యాక్రమణములను మిత్రదినమునకు మొన్నటి నాలుగు దినములలో ఇటలీపై బాంబులతో దాడి చేయుచున్నవి. అర్థపు నుండి యుద్ధప్రారంభ ఈ విమానదాడులు జరుపబడుచున్నవి.

క్రిటను కోస్తాలో కొన్నిప్రదేశముల నుండి జర్మనీయులు పారిపోయినట్లు వార్తలు వచ్చినవి. ప్రస్తుతపై జర్మనీ సంధ్యాసేన ప్రయత్నము చేయుచున్నట్లు కనుపడుచున్నది. కాబట్టి ప్రధానకోస్తా ప్రదేశములలో యూరోపు పైకి దండయాత్ర ప్రారంభమగునని ఆశించుచున్నారు. ఇటలీలో జర్మనీ సైన్యము ఉన్నదనుట నిజమే కాని ఇటలీ ప్రజలు ఆ సైన్యమును ఓడించుటకు సిద్ధమగుచున్నారు. కాబట్టి ప్రధానకోస్తా ప్రదేశములలో యుద్ధము ప్రారంభమగునని ఆశించుచున్నారు. ఈ విధముగా ఆక్రమణ జరుగుచుండెనని మిత్రమండలి తమ యుద్ధతంత్రమును ఉపయోగించుకొనుటకు సిద్ధమగుచున్నారు. ఆక్రమణ జర్మనీకి ఇష్టమైనదని కాబట్టి ప్రధానకోస్తా ప్రదేశములలో యుద్ధము ప్రారంభమగునని ఆశించుచున్నారు.

ఇటలీలో జర్మనీ యుద్ధం చేయును'

బర్న్, ఆగస్టు 18:— ఇటలీలో యుద్ధము చేయుటకు జర్మనీ 15 డివిజనులను అక్కడనుండి ఉపసంహరించి ప్రత్యేకము కనుక మిత్రులమధ్యలో బాంబులను ఇచ్చుచున్నదా లేదా అను విషయంలో జర్మనీకి ప్రాధాన్యతలేదు. ఇటలీ ప్రభుత్వమును కష్టమునకు గురిచేయుటకు కూడ, ఇటలీలో ప్రజలందరు మిత్రులకు అనుకూలంగా తిరుగుబడి స్వేచ్ఛను పొందుటకు ప్రయత్నించుచున్నారని వెల్లడియగుచున్నది.

జపానుపై విషయుద్ధమే వర్ధ

జపానుతో యుద్ధమువలనగిలు విధానము గూర్చి క్విబెక్ సమావేశములలో చర్చలు జరుపబడినవని ప్రధాన ప్రచారాధికారి మంత్రి యిచ్చిన ప్రకటనను పత్రికావిలేఖరుల సమావేశంలో తెలిపెను.

పర్చిలు-బాజ్వెల్లు లండనుబాంబోగలరు:

క్విబెక్, ఆగస్టు 18:— క్విబెక్ సమావేశంలో పాల్గొనుటకు వచ్చిన పర్చిలు బాల్డ్విన్ లండనుకు తిరిగి వెళుటకు వీలుగలదని ఆశించుచున్నారు. కాబట్టి ప్రధానకోస్తా ప్రదేశములలో యుద్ధము ప్రారంభమగునని ఆశించుచున్నారు. ఈ సమావేశములలో పాల్గొనుటకు వచ్చిన జర్మనీ ఇష్టమైనదని కాబట్టి ప్రధానకోస్తా ప్రదేశములలో యుద్ధము ప్రారంభమగునని ఆశించుచున్నారు.

ఇటలీలో ఇబ్బందులతో యుద్ధం

ఇటలీపై బాంబులను జర్మనీయులు వర్షించినట్లు తాము కనుగొన్నట్లు రేడియో ప్రకటించినది. ఇటలీలో జర్మనీ సైన్యమును ఓడించుటకు ఇటలీ ప్రజలు సిద్ధమగుచున్నారని ఆశించుచున్నారు. కాబట్టి ప్రధానకోస్తా ప్రదేశములలో యుద్ధము ప్రారంభమగునని ఆశించుచున్నారు. ఈ విధముగా జర్మనీ ఇష్టమైనదని కాబట్టి ప్రధానకోస్తా ప్రదేశములలో యుద్ధము ప్రారంభమగునని ఆశించుచున్నారు.

సిసిలీయుద్ధంలో శత్రువష్టం

లండను, ఆగస్టు 18:— సిసిలీయుద్ధంలో ఆగస్టు 10-వ తేదీవరకు అమెరికనులకు కలిగిన నష్టము, సుమారు 1,67,000 మంది మృత్యువాతపడగా 32,000 మంది గాయపడినారని ప్రకటించబడినది.

"ఇప్పటివరకు జరుపబడిన యుద్ధములో ప్రత్యేకము గానూ, ఇటలీలో జర్మనీయులు 70-75 శాతం మృత్యువాతను, మరి 50 శాతం నష్టపడినారు. అమెరికనులు 30 శాతం మాత్రమే నష్టపడినారు." అని రేడియో చెప్పెను.

అమెరికను ఆక్రమణలవలన ఇటలీ మిత్రసేన వారికి లభించినది. ఇటలీలోని జర్మనులకు సంబంధించిన కేంద్రములు ఇటలీయుద్ధ కాలములో 1,35,000. ఇందు ఇటలీయులు 12,000 మంది, మరి 500 మంది, 502 ఇంజనులు నష్టపడినవి. అందు 11 నౌకలు శత్రువులకు 1,000. ఇందు ఇటలీ జర్మనులకు మిత్రపక్షాలకు మధ్య కుదుర్చుకొనుటకు ప్రయత్నించినవి.

అల్జీరియల్లో

అల్జీర్స్, ఆగస్టు 18:— మధ్యధరాసముద్రమందు నిన్న జరిగిన దాడిలో శత్రువుకు అపారనష్టం సంభవించినదని అధికారులు తెలుపుచున్నారు. ఒకచోట నలిచియుండిన సుమారు 150 విమానాలమీద బ్రేలందు బాంబులు వర్షించినవి. హోంగర్లు యితరభవనాలకు బాంబులు జబ్బులు తగిలెను.

సిసిలీప్రజలకు శత్రువు ఆశ్రయం

లండను, ఆగస్టు 18:— సిసిలీయుద్ధంలో ఆగస్టు 10-వ తేదీవరకు అమెరికనులకు కలిగిన నష్టము 1,67,000 మంది మృత్యువాతపడగా 32,000 మంది గాయపడినారని ప్రకటించబడినది.

"ఇప్పటివరకు జరుపబడిన యుద్ధములో ప్రత్యేకము గానూ, ఇటలీలో జర్మనీయులు 70-75 శాతం మృత్యువాతను, మరి 50 శాతం నష్టపడినారు. అమెరికనులు 30 శాతం మాత్రమే నష్టపడినారు." అని రేడియో చెప్పెను.

అమెరికను ఆక్రమణలవలన ఇటలీ మిత్రసేన వారికి లభించినది. ఇటలీలోని జర్మనులకు సంబంధించిన కేంద్రములు ఇటలీయుద్ధ కాలములో 1,35,000. ఇందు ఇటలీయులు 12,000 మంది, మరి 500 మంది, 502 ఇంజనులు నష్టపడినవి. అందు 11 నౌకలు శత్రువులకు 1,000. ఇందు ఇటలీ జర్మనులకు మిత్రపక్షాలకు మధ్య కుదుర్చుకొనుటకు ప్రయత్నించినవి.

అల్జీరియల్లో

అల్జీర్స్, ఆగస్టు 18:— మధ్యధరాసముద్రమందు నిన్న జరిగిన దాడిలో శత్రువుకు అపారనష్టం సంభవించినదని అధికారులు తెలుపుచున్నారు. ఒకచోట నలిచియుండిన సుమారు 150 విమానాలమీద బ్రేలందు బాంబులు వర్షించినవి. హోంగర్లు యితరభవనాలకు బాంబులు జబ్బులు తగిలెను.

నాల్గువైపుల నుండి దండయాత్ర

ప. యం. అను న్యూయార్కు పత్రిక ఇలా వ్రాసెను:—

పసిఫిక్ యుద్ధం మునిపటి రంగానికి యుద్ధములో ప్రముఖపాత్రనుకు మిత్రసేనలు పట్టు పంపుటకు ప్రయత్నించినవి. స్వీడనులో జరిగిన హూజుబెల్లు-చర్చిలు సమావేశములలో సూచిస్తున్నాయి. ఆఫ్రికాలో ఉత్తర భాగమందలి మిత్రపక్షపు దళములు నష్టపడి కొన్నిచోట్ల చేస్తున్నారు. యుద్ధము రోజులో పెరుగుతూ వస్తుంది. కాలక్రమేణ దక్షిణాఫ్రికాలో ఉత్తర భాగమందలి మిత్రపక్షపు దళములు ఇప్పుడు ఆక్రమించినవి. ఆఫ్రికాలో ఉత్తర భాగమందలి మిత్రపక్షపు దళములు ఇప్పుడు ఆక్రమించినవి. కాలక్రమేణ దక్షిణాఫ్రికాలో ఉత్తర భాగమందలి మిత్రపక్షపు దళములు ఇప్పుడు ఆక్రమించినవి. ఆ

ఈ వలెను

బెజవాడ మునిసిపాలిటీ

బెజవాడ మునిసిపాలిటీకి పైప్‌లైను పిట్టింగ్ కావలెను. 5-1-1988 వ తేదీగల జి. ఓ. నెం. 19 లో నిర్దేశించిన యోగ్యతలుగలవారే దరఖాస్తు పెట్టుకొనవలెను. దరఖాస్తులు 30-8-43 లోపల చేరవలెను.

కమీషనరు.

నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఇపుడు మద్రాసు సెంట్రలునుంచి, కుద్దారోడ్డుకు నడచుచున్న నెం. 9 ప్యాసింజరు యింకమీద వాల్తేరుతో ఆగిపోవును.

కుద్దారోడ్డునుంచి మద్రాసు సెంట్రలుకు నడుచుచున్న నెం. 32 ప్యాసింజరు యికముందు వాల్తేరు నుంచి మద్రాసునకు నడచును.

ఉచితము

మా రేడియం న్యూగోల్డు, ఆభరణాలను అమ్మి సెలకు రు. 800/-లు గణించుకొనండి. ఇది గీటురాతిపై అసలుబంగారంతో నలెనుండి, తీగగాను, రేకుగాను చేయనగును. 6 తులల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు క్రొత్త ఉంగరాలు శాంపిలుగా పంపబడును. క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితము. 2(2-111)

NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

హోమ్యోపాథిక్ డిస్పెన్సరీ. గవర్నమెంటు రిజిస్టర్డు. ఖుర్దు ప్రాంతం నా సారంబల్ల నిలిచియున్నా, 6 గం॥ లలో నయపరిచెడుచుండు. ఖరీదు 2/8. ఇంగ్లీషులో ప్రాయుదు. విదేశములకు వి. పి. ఆర్డరింపబడును.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. I)
126/2, Hazra Rd., Kalighat.
ఫ్లాట్సులు:—అప్పా అండ్ కో, యిస్ట్లనేడ్, మద్రాసు. హరి అండ్ సన్సు, 93 చైనాబజారు, మద్రాసు.

ప్రేమ లేఖలు

వీటిలో పళ్లు పులకరింపజేసే రహస్య ప్రేమ లేఖలు కలవు. రహస్యంగా చదువుకోటానికి మంచి పుస్తకం. రెండు వేల కాపీలు ఒక్క నెలలో అమ్ముడుపోయినవి. కొద్ది ప్రతులు మాత్రమే మిగిలియున్నవి. త్వరపడుడు.
ఎం. ఓ. ద్వారా వెల అ॥ 12/-. వి. పి. ద్వారా రు. 1-4-0
ఉపకరణము:—ప్రతి అర్థరాత్రిలోను అందమైన పోజులలో తీసిన అడిగ మరకతమణుల ఫోటోలు పెట్టు ఒకటి ఉచితంగా పంపబడును. 11 (2-79)
KARTAR SINGH ATISH,
Lal Chowk, (3) Lahore.

సహజసిద్ధమైన సుఖవిరేచనకారి

లేపలను కొయగూరలచే తయారుచేయబడుటవలన సుఖవిరేచనమును గాంచు సామాన్య ఔషధములకంటె ఉత్తమమైనది. లిక్సెన్ మలబద్ధకమును పోగొట్టుటయేగాక అందువలన కలిగే జబ్బులను నివారించును. మనస్సు క్రుంగుట, అలసటచెందుట, నిద్రలేకపోవుట, పిత్తము, తలనొప్పి, అజీర్తి, ఆకలి మందగించుట మున్నగునవి మలబద్ధకమువలన కలుగుచున్నవి.
లిక్సెన్ రెండువిధములుగా తయారుచేయబడినది. లిక్సెన్ యెలెక్సిర్—ద్రవరూపము—మరియు లిక్సెన్ లాజెన్‌జెస్.
మీకు కావలసినదానిని తీసికొనుడు.

L.L.137.

శగలకు రామబాణం
ఘనసారవందిని
ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శగరోగములకు, స్త్రీల కుసుమవ్యాధులకు, మూత్రవ్యాధులకు బ్రహ్మాయుధము.
సీసా 1-కి గు. 1-కి.మి. ఆనుపానమునకు చందని అత్తరు సీసా అ. 8/- వి. పి. అ. 9.
టి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను నం॥ శ్రావణ బ॥ పంచమి 1943 నం॥ ఆగస్టు 20 శుక్రవారం

సూ॥ సం॥ సా॥ 4-35 రేప ఉ॥ 11-15 వర్జ్యంలేదు.

బ॥ షష్ఠి ఆగస్టు 21 శనివారం

సూ॥ మ॥ మ॥ 8-31 అశ్వి ఉ॥ 10-50 వర్జ్య ఉ॥ 6-54 ల 8-28 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ శ్రావణ బ॥ చవితి
గురువారము

ఇతరుల గతి ఏమి!

చెన్నపట్టణమునందును, ఇతర పట్టణములయందును, ఆహారధాన్యముల సందర్భమున రేషనింగు పద్ధతిని ప్రవేశపెట్టుటకు మద్రాసు ప్రభుత్వమువారు సన్నాహములు త్వరితముగ పూర్తిజేయుచున్నారు. కడప మొదలగు కొన్ని పట్టణముల యందు, అపుడే ఈపద్ధతి ప్రారంభింపబడినది. చెన్నపట్టణమున రేషనింగు కొలదిదినములలోనే ప్రారంభమగునని అధికారులు ప్రకటించిరి. ఇతర పట్టణములయందు గూడ రేషనింగు అమలులోనికి వచ్చుట కెక్కువరోజులు పట్టునటుల కనుపింపదు. ఆహారధాన్యములకు ప్రస్తుత మెక్కువ చిక్కుపడుచున్న పట్టణములలో ముందు, మిగిలిన పట్టణములలో తరువాత అనుతరతమ భేదములు దప్ప ప్రభుత్వమువారి విషయమున నెట్టి మినహాయింపులను దలపెట్టినటుల గూడ కనుపింపదు.

ఆహారధాన్యముల చిక్కు తొలగించుటకి రేషనింగు పద్ధతి యెంత నిష్ప్రయోజనమైనదో మేమిదివర కనేక సమయములయందు నిరూపించియుంటిమి. ఇపుడధికారులు గూడ అంగీకరించుచున్నటుల- నిజముగ దేశమున తగినంత సరకు లేకపోవుటచేతనే ఈ చిక్కు - యేర్పడియున్నయెడల, పంటను హెచ్చించుటకు అధికారులు ప్రయత్నింపవలసినది. "రేషనింగు" పద్ధతి ఉన్న సరకును నల్లురకును వారి ఆవశ్యకతల ననుసరించి పంచిపెట్టుటకు మాత్రమే ఉపకరించును. తగినంత సరకు తమవద్దలేనిచో రేషనింగు పద్ధతియందు, ప్రజలకు నిర్ణయించిన ఆహారపు పరిమాణమును తగ్గించి యూరకొనెదరు. విజయనగరమునందును; బెంగుళూరి యందును అధికారులట్టి పద్ధతినిదివరకే అనుసరించినటుల వార్తలుదెలుపుచున్నవి. కనుక సరకు తగినంత లేనియెడల, ప్రజలు అర్ధాకలితోడనే జీవితములు గడుపవలసిన దుస్థితి తప్పదు. తినుటకు సరిగ తిండిలేకపోవుట చే ప్రజారోగ్యమును శిథిలమై ఎట్టి వ్యాధులకారకమగుదురో వేరుగ చెప్పనక్కరలేదు. కనుక పంటల నభివృద్ధిపరుచుటకు మారు "ఆహారపదార్థముల లోటుచే నేర్పడిన సమస్యను రేషనింగు పద్ధతివలన తప్పించుకొనవలెనని జూచుట" ఇండియన్ ఫైనాన్సు పత్రిక వ్రాసినటుల "క్రూరమే గాక నిరర్థకము గూడను."

అది యట్లుండ చెన్నపట్టణమున "రేషనింగు" అధికారి ఇపుడు ప్రకటించిన నియమములవలన క్రొత్త సమస్యలనేక ముద్భవించుచున్నవి. నగర సరిహద్దులయందు నివసించుచున్నవారికిమాత్రమే ఈ రేషనింగు కార్డులొసగబడును. వానివలన నగరవాసులకు ఏదో కొంత ఆహారపదార్థము లభించుట నిజమే. కాని గృహములుగాని స్థిరనివాసములుగాని లేక చెట్లక్రిందనుబయళ్లయందును నివసించుచున్న నిరుపేదలగు పాటకజనుల గతి యేమి! వికలాంగులగు భిక్షుకుల గతి యేమి! రేషనింగు వచ్చినపిమ్మట వీరికిపుడు దొరకుచున్న 'నాల్గుగింజలు' గూడ లభింపవు. వారి సంరక్షణకు అధికారులేమైన యేర్పాటుల గావించిరా? దీనికంటెను గూడ ప్రధానమగు విషయ మింకొకటి గలదు. చెన్నపట్టణమునందలి వివిధ కార్యాలయములలోనూ, పారిశ్రామికసంస్థలలోనూ పనిచేయుచున్నవారిలో అనేకవేలమంది నగరసరిహద్దులకు వెలుపల నున్న పరిసర గ్రామములలో నివసించుచున్నారు. వారందరింతవరకును, తమకు కావలసిన ఆహారధాన్యములకు గాని, ఇతర పదార్థములకుగాని పూర్తిగ చెన్నపట్టణమునే ఆధారపడుచుండిరి. అట్టి పట్టణేతర వాస్తవ్యుల మాట ఏమి! చెన్నపట్టణమున 'రేషనింగు' నమలుజరిపి 'పర్మిటు'లు లేనివారికి సరకు విక్రయింపరాదని పట్టణ వర్తకులనిషేధించునెడల, పరిసరగ్రామములయందు నివాసములు గలవారందరును చెప్పనలవిగాని చిక్కులకు లోనుగావలసివచ్చును అందుచే వారాప్రదేశముల వదలి పట్టణములోనికి తరలివచ్చు చో నగరమున జనసమ్మర్దము దుర్భరమై ఆహారసమస్యయే గాక, క్రొత్త గ 'గృహసమస్య'గూడసంభవించును.

ఇది ఒక్క చెన్నపట్టణమునకేగాదు. పరిసర గ్రామములలోని ప్రజలలో అధికభాగముతామునిపండించుకొను సరకులను, తయారుచేయు వస్తువులను పొరుగున నున్న బస్తీలకు వచ్చి విక్రయించుకొనుచుందురు. తమకు కావలసిన ఆహారధాన్యాదిపదార్థముల నాపట్టణములనుండియే కొని తీసుకొనిపోవుచుందురు. ఆ పట్టణములనుండి వారిదివరకువలె ఆహారధాన్యములకొని పోజాలనియెడల వారిస్థితి దుర్భరమగును. అందుచే పట్టణములలో 'రేషనింగు' నమలు జరుపునపుడు, పరిసరగ్రామములలో వసించు ప్రజల ఆవశ్యకతలకుగూడ తగినయేర్పాటు లొనర్పవలసియున్నది. లేనిచో, నీ పట్టణములయొక్కయు పల్లెలయొక్కయు ఆర్థికనిర్మాణమంతయు తారుమారై పోవును. అయినను చెన్నపట్టణమున గాని, రేషనింగు ప్రారంభముగానున్న ఇతర పట్టణములయందుగాని, అధికారులీవిషయమై ఇంతవరకేమాత్రము శ్రద్ధ వహించినటుల కనుపింపదు.

సరిహద్దు రాష్ట్ర అసెంబ్లీ

మంత్రుల జీతాల నిర్ణయం

పెషావరు, ఆగస్టు 18:—

ఈవారాళ సరిహద్దురాష్ట్రం అసెంబ్లీలో అరగంటలోపలనే మంత్రులు పుపపాదించిన ఆరు బిల్లులను మూడుసారులున్ను చదివి ఆమోదించారు. ఇది మిక్కిలి అపూర్వమైన విషయం.

మంత్రుల జీతాల బిల్లులో వక్క నెలకు ప్రధానమంత్రికి జీతం 1750 రూపాయలు. తక్కినమంత్రుల కొక్కరిని 1500. అధ్యక్షునకు 1250 చొప్పున నిర్ణయింపబడినది. ప్రతికూలపక్షంవారి రివాళకూడా సఫలురాలేదు.

బొంబాయి విశ్వవిద్యాలయానికి భూరి విరాళం

బొంబాయి, ఆగస్టు 18:—

బొంబాయి విశ్వవిద్యాలయం టెక్నాలాజికలుశాఖకు సంబంధించేలాగు కెమిస్ట్రీలో పరిశోధనలను జరపడంకోసం సర్ హోమీ మెహతాగారు 7,00,000 రూపాయలను విరాళంగా యిచ్చారని యీవారాళ విశ్వవిద్యాలయంసభలో వైస్‌ఛాన్సలరు బి. జి. వాడియాగారు ప్రకటించారు.

మదరాసు రేషనింగు ఆర్డరు

రేషనింగు ఆఫీసరుల నియామకం

మదరాసు, ఆగస్టు 18:—

మదరాసు రేషనింగు ఆర్డరు మదరాసు నగరంలో ఆగస్టు 17 నుండి అమలుబడు వచ్చినట్లు యీ వారం గజిటులో ప్రకటించబడెను. గజిటులో సదరు ఉత్తరువు యిట్లు గలదు:—

1943 మదరాసు రేషనింగు ఆర్డరు 1 వ క్లాజు 3 సబుక్లాజులోగల అధికారమునుసరించి గవర్నరుగారు 1943 ఆగస్టు 17 వ తేదీన సదరు ఆర్డరు అమలు జరుగునట్లు నిశ్చయించిరి.

2 (ఎ) క్లాజు ప్రకారం గవర్నరుగారు, ఇ. డి. శేల్వనాయకంగారు, మదరాసునగరం రేషనింగు ఆఫీసరుగ నియమింపబడిరి:—

రేషనింగుకార్డులు

ఈ దినుల 14 గురు ఉద్యోగులును అసిస్టెంటు రేషనింగు ఆఫీసరులుగ నియమింపబడిరి:—శ్రీయుతులు డబ్ల్యు. ఆర్. కదిరివేలు మదల్యారు, టి. రామయ్యసూరి, డి. రామచంద్రరావు, టి. ఇ. త్యాగరాజపిళ్లై, ఎస్. యు. పరశురాంనాయకు, ఆర్. శ్రీరంగాచారి, ఎస్. భవానిశంకరు, జె. వెంకయ్య, పి. రంగారావు, ఎం. సత్యరామయ్య, ఏ. రహీముఖాను, జె. జె. జాకూబు, మహమదుహుస్సేను, షేకుదావూదుగార్లు.

అసిస్టెంటు రేషనింగు ఆఫీసరులకు ఏ ప్రాంతంలో ఎవరికి అధికారంవుండునో రేషనింగు ఆఫీసరు నిర్ణయించును.

రేషనింగు ఆర్డరులో 15 క్లాజునందు 3 (ఎ), (బి), II సబుక్లాజులందు, 19 వ క్లాజునందు పేర్కొనబడిన అధికారాలు విధులను నిర్వర్తించుటకు రేషనింగు ఆఫీసరుకి అసిస్టెంటు రేషనింగు ఆఫీసరులకు సివిల్ సప్లయిసు కమిషనరు ఒసంగిరి.

త్వరలో రేషనుకార్డులు సంగబడును

రేషనింగు పద్ధతిలో నగరం ఏడుసర్కిల్సుగా విభజింపబడినది. (సర్కిల్సు వివరాలు నిన్నప్రకటింపబడినవి.) ఈ ఏడుసర్కిల్సులో నివాసులకు రేషనుకార్డులు ఒకటిరెండురోజులలో అందజేయబడునని తెలియుచున్నది. మూడురోజులలో కార్డుల పంపకం ముగియగలదు. ప్రతిసర్కిల్సులో తగినన్ని బియ్యం విక్రయశాలలు ఏర్పాటు చేయబడినవి. ప్రారంభపు పనులన్ని కొద్ది రోజులలో ముగియగనే బియ్యం రేషనింగు అమలు జరుపబడును.

ఆర్డరు సవరణలు

మదరాసు రేషనింగు ఆర్డరునకు కొన్ని సవరణలు గజిటులో ప్రకటింపబడినవి. రేషనింగు పద్ధతి అంతయు సరిగ అమలు జరుగుచున్నట్లు తనికీ చేయుటకుకంట్రోలుఅధికారంకలిగియుండు రాష్ట్రీయ ఫుడురేషనింగు కంట్రోలరు అను ఒక ఉద్యోగిని ప్రభుత్వంవారు నియమించునకు అధికార మొసంగబడెను. రేషనింగు ఆఫీసరులు అసిస్టెంటు రేషనింగు ఆఫీసరులు అతని అధికారంక్రింద పనిచేయుదురు.

రేషను కార్డుగలవారు బియ్యం దుకాణం యజమానివద్ద పనిలోనుండినచో యజమాని వద్దనే రిజిస్టరు కావాలి. రెండుసెలలు పోయినాక యితర చిల్లరవర్తకులు ఎవరికద్దనైనా రిజిస్టరు కావచ్చును.

రేషనుకార్డులు గలవారు బియ్యపు దుకాణాలలో యాదిసురీతి రిజిస్టరు చేసుకోవాలి. తాను స్వయంగాపోయి లేక ఏజెంటునిపంపి తనసర్కిలులో అనుమతిపైబియ్యం విక్రయించు దుకాణదారునికి తన కార్డు యివ్వాలి. కార్డులో పేరొకరుకాదుపేరు పేర్కొనబడియున్నను సరే తనకిష్టమగు దుకాణంలో రిజిస్టరుచేసుకోవచ్చును. దుకాణదారుడు రేషనుకార్డు నెంబరు, పేరు పైవిలాసం తన రిజిస్టరులో వ్రాసుకొనును. రేషను పెర్మిటులో రేషనింగు ఆఫీసరువద్దనే రిజిస్టరు చేసుకోవాలని యున్నచో, గృహస్తు ఆఫీసరువద్దకే పోయి పెర్మిటు చూపి రిజిస్టరు చేసుకోవాలి.

ఎం. ఎస్. ఆనీగారు

మదరాసు రాక

మదరాసు, ఆగస్టు 19:—

ఇండియా ప్రభుత్వంవారి ఏజెంటుగ సింహళం పోవుచున్న ఎం. ఎస్. ఆనీగారు నిన్నరాత్రి వార్ధానుండి మదరాసు వచ్చిరి. బి. విశ్వనాథం ఐ. సి. యస్. గారు కూడ వారితోనే ఆరైలులో ఢిల్లీనుండి వచ్చిరి విశ్వనాథంగారు కొలంబోపగూడ వెళ్లుదురు.

ఆనీగారిని పలువురు ఉద్యోగితరులు ఉద్యోగులు సెంట్రలు స్టేషనువద్ద కలుసుకొని పూలమాలలు వేసిరి. వారిలో ఆర్. సూర్యనారాయణ, పి. రాఘవన్నాయకు, రాఫ్‌ఫాషా, కె. కోదండపాణి, జి. డి. విలియమ్సుగార్లు ప్రముఖులు.

ఆనీగారు రండబ్బుగోదులూమహారాష్ట్రి భవనమునందు బసచేసి 20 వ తేదీరాత్రి కొలంబోకు పోయెదరు.

బెంగాలు నుంచి ఎగుమతులు ఆగనేలేదు

సర్ అజీజులుహాకుకు ఫజులలుహాకు జవాబు

కలకత్తా, ఆగస్టు 17:—

సర్ అజీజుల్ గారికి ప్రత్యుత్తరముగ బెంగాలు మాజీప్రధాని ఫజులలుహాక్ గారు ఈక్రింది ప్రకటనను గావించుచున్నారు.

బెంగాలుకు వెంటనే యెట్టి సహాయమును చెయ్యకూడదు అనే స్థితిని యిండియా ప్రభుత్వంవారు అంగీకరించారు. బెంగాలు ప్రభుత్వంవారు అంగీకరిస్తే తప్ప - బెంగాలు నుంచి ఎగుమతులను చెయ్యమని ఇండియా ప్రభుత్వంవారు అంతఃకరణ సాక్షిగా వాగ్దానం చేసిన తరువాత కూడా వారు బెంగాలునుంచి మిక్కిలి దుబారాగా ఎగుమతులను చేస్తూనేవున్నారు. ఈవిషయమై నేను గావించిన ఆరోపణలకు సర్ అజీజులుహకుగారు జవాబు చెప్పనేలేదు. ఇప్పుడు కూడా బెంగాలు నుంచి ఎగుమతులు మిక్కిలి విస్తారంగా పోతూనే వున్నాయి. ఇండియా ప్రభుత్వంవారు కోరినందువల్లనే యివి జరుగుతూ వున్నాయని వూహించడానికి అవకాశం వుంది. ఎగుమతులు జరగడంలేదని భారత ప్రభుత్వప్రభుత్వులు తెలుపుతూ వున్నప్పటికీ యెగుమతులు జరుగుతూనే వున్నాయన్నసంగతి తమకు బాగా తెలిసేవుంది. బెంగాలులో యిప్పుడేర్పడిన తీవ్రతమైన విషమస్థితికి యిండియా ప్రభుత్వంవారు యీ రాష్ట్రంనుంచి బియ్యమును విస్తారంగా ఎగుమతిచేస్తూ వుండడమే కారణంగాని తానిచ్చిన పుపన్యాసా లెంతి మాత్రము కారణం కావని ఫజులలుహాకు గారు వ్రాశారు.

కాగితం సరఫరా

కంట్రోలుసంగూర్చి సర్ హైదరీ వ్యవసంగం

బొంబాయి, ఆగస్టు 18:—

భారతదేశ వార్తాపత్రికల సంఘంవారి తరపున అధ్యక్షులు అమృతలాల్ సేట్ గారు పరిశ్రమల శాఖా కార్యదర్శి ఎం. ఎస్. ఎ. హైదరీగారికి తేనీటి విందుఇచ్చారు. వార్తాపత్రికల కాగితానికి గరిష్ఠప్రమాణాధరను నిర్ణయించవలెననీ, టన్నుకు రూ 400/- కాక రూ 50/- లాభం వర్తకునకువచ్చిన చాలనని చెప్పారు. కాగితం సమంగా పంపిణీ చెయ్యడానికిగాను సాలుకు 75 టన్నులు మించి 10 టన్నులకు లోబడక వాడేవారంతా ఆడిటర్సు సర్టిఫికెటు దాఖలుచేయించవలెననీ పది టన్నుల లోబడి వాడేవారికి 'ఆడిట్'నంచి మినహాయించవలెననీ, పత్రికలకు కాగితం పంపకంలో కాగితం దిగుమతులుచేయించుకోవటానికిలైసెన్సులనిప్పించవలెననీ, వర్తకులకే గుత్తకివ్వటం కూడదనీ చెప్పారు.

కరాచిపత్రికారవయితల సంఘపు తీర్మానం

కరాచీ, ఆగస్టు 18:—

హిందూ అనే దేశభాషాపత్రికను తిరిగి ప్రచురించ నివ్వ అనుమతి నిరాకరించిన భారతప్రభుత్వ చర్యను నిరసించుచూ సింధుపత్రికా రచయితల కార్యసంఘ మువారొక తీర్మానమును గావించిరి. "అ. భా. వార్తాపత్రికా సంపాదకులసంఘమువారితో ప్రభుత్వమువారొక సంప్రదింపును గావించుకొనిరి. 'హిందూ' పత్రికకుగూడా అందు ప్రాతినిధ్యముకలదు. ఇట్టి ఎడ భారతదేశంలోని పత్రికలకు కాగితం లేక పోకుండా ఈ చర్య తీసుకున్నామంటూ ఆ పత్రిక పునర్ముద్రణకు ప్రభుత్వము అంగీకరించకుండుట అశ్చర్యమనుచున్నది. వెంటనే ఆ పత్రికకు కాగితమైనను నిష్పక్షపాతరేలేదు. ఉన్న కాగితమును కంట్రోలు ఆర్డరుక్రింద ఉపయోగించుకొన అనుమతిమాత్రము కోరెను. 1942 ఆగస్టు 8వ తేదీన పత్రికలపై గావించబడిన నిర్బంధపు టుత్తర్వులకు అసమ్మతి సూచకముగా ఇతరపత్రికలతోబాటు 'హిందూ' పత్రికగూడా మూయబడెను. 1915 సం॥ నుండి సింధురాష్ట్రవాసులకు సేవచేయుచున్న ఈపత్రికను ఇతరపత్రికలవలెనే ప్రచురించనిచ్చుట ప్రభుత్వధర్మము. ఈ పత్రికకు జరిగిన అన్యాయమును సవరించుటలో అ. భా. వార్తాపత్రికల సంఘాధ్యక్షులూ, ప్రచారశాఖ సభ్యులూ కృషిచేయ ప్రార్థించుచున్నారు.

హైదరీ సమాధానం

హైదరీగారు సమాధానం చెప్పారు:—

చిన్న పత్రికలకు కాగితం సప్లయి విషయమై సానుభూతితో ఆలోచిస్తాను. నేను ఈ శాఖలో ఉద్యోగంలోకి వచ్చేప్పటికి పరిస్థితులు అసంతృప్తికరంగా నుండినవి. కొన్ని ఇబ్బందులు పడినాక, యిప్పుడు రేషన్ కార్డులు గలవారికి కాగితం లభించుచున్నది. కొందరు హెచ్చుగా దాచినవారి నుంచి తీసుకొని పై వారికి ప్రభుత్వం పంచవలసివచ్చుచున్నది. సరఫరాలో ఆలస్యము ఆటంకములూ ఉండినా, ప్రభుత్వచర్యవల్ల చాల పత్రికలు మూసివెయ్యకుండా ఉండడమైనది.

ఢిల్లీ యునివర్సిటిలో ముస్లిం ప్రాతినిధ్యము

భారతశాసనసభలో లీగు-ప్రభుత్వాల బలాబలపరీక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 17:—

ఢిల్లీ యూనివర్సిటిబిల్లు ప్రభుత్వానికి ముస్లింలీగుకు మధ్యబలమును పరీక్షించునట్టిదై యున్నది. ఉభయపక్షములు హామీతో ఎదిరిపక్షంయొక్క తాళిమిని విసికించుటకు చూస్తున్నవి.

ఈబిల్లు అసెంబ్లీలో చర్చకు రాకపూర్వం ఢిల్లీవాసుల విద్యావిషయమై భారతదేశమున అన్ని ప్రాంతాలవారు యింత ఎక్కువ నుంది యీవిషయమున అభిమానం చూపుదురని ఎవరుగాని అనుకోలేదు. స్వల్పప్రాముఖ్యముగల యిటువంటి బిల్లు అసెంబ్లీలో యింతకు పూర్వము ఎన్నడూ యింత ఎక్కువగా వాదోపవాదాలు కలగజేయలేదు. ఆ సెంబ్లీలో చర్చకు వచ్చిన యీ బిల్లు సవరణలు వందకు మించినవి. ఈ చర్చలు భీమా చట్టము బిల్లు ఆదాయపన్ను కంపెనీల బిల్లులు చర్చకు వచ్చినపుడు జరిగిన వాదోపవాదములకు సమానముగా నున్నదని చెప్పవచ్చును. సభ్యులు బిల్లుపై మాట్లాడు నట్లు ప్రోత్సహింపబడుచున్నారు. వారు దీర్ఘ ఉపన్యాసాలిస్తున్నారు ప్రతిసవరణ ఓటుపైకొనబడుచున్నది. 25 మందికంటే ప్రతిపక్ష సభ్యులు హాజరుగా నుండకపోయిననూ వారు కాలహరణపు ఎత్తులు అవలంబిస్తున్నారు.

యూనివర్సిటీలో మత సంఘాల ప్రాతినిధ్యం విషయమై చర్చలు విరామంలేకుండా సాగెను. గతవారంలో జెలిపిన వాదాలే ఉపన్యాసకులు మళ్లీ యీ వారమునకు కూడా ఏకరువు పెట్టిరి పాకిస్థాన్ సిద్ధాంతము రెండుజాతుల సిద్ధాంతము హరిజనస్థాన్ మున్నగు అసందర్భ విషయాలు చర్చలలో తేబడెను. అట్టి విషయాలు బిల్లుచర్చలో అసందర్భమైనవని కూడా కొందరు వెనుకటెంచీల సభ్యులు ఆక్షేపించిరి. కాని ప్రయోజనం లేకపోయెను. చర్చమాత్రం దీర్ఘంగానే సాగెను. బహుశా యీ వారమునను యింకోవారము కూడాను చర్చసాగవచ్చును.

ప్రభుత్వవైఖరి

యూనివర్సిటీ సంస్థలలో మైనారిటీలకు సరిగా ప్రాతినిధ్యం లేదని ముస్లింలీగు గావించిన ఆరోపణను ప్రభుత్వమువారు ఒప్పుకొనియుండికూడా యింకా పూర్వముతో అట్టి సవరణలను ప్రతిఘటిస్తున్నారు పై పద్ధతిని గాకుండా ఛాన్సలరు నామినేషనుల మూలమున మైనారిటీలకు ప్రాతినిధ్యమిచ్చుట ప్రభుత్వము ఉద్దేశ్యముగానున్నది ఇందువల్ల ఉభయ పక్షాలు మొండిపట్టుతో కమ బలాబలమును పరీక్ష చేసుకొన ప్రయత్నించారు. నేడు 14 సవరణలు మాత్రమే పరిష్కారమయ్యెను. ఇంకా 80 సవరణలు పరిష్కారం కావలసియున్నవి బిల్లు మూడోరీడింగు జరుగుటకు కనీసం ఒక రోజు కావలసియుండును. వైస్రాయి అనుమతి పొందటానికి పూర్వం యీబిల్లు స్టేటు కౌన్సిలులోకూడ చర్చింపబడవలసియున్నది. అదని కనీసం రెండురోజులు పట్టును.

ఋణపరిష్కారచట్ట సవరణ

మదరాసు, ఆగస్టు 18:—

మదరాసు వ్యవసాయదారుల ఋణపరిష్కారచట్ట సవరణ చట్టము (1943) గవర్నరుగారి అనుమతిని బడసినది. 1938 చట్టపు సెక్షను 28 ప్రకారం ప్రభుత్వంవారు నిర్ణయించిన నిబంధనలు యీ సవరణ చట్టమునందు చేర్చబడినవి. తగవు పరిష్కరింపబడి తగ్గింపబడిన ఋణమొత్తముకొరకు కోర్టునకు అపీలు చేసుకొనుటకును, సదరు నిర్ణయముపై అపీలుచేసుకొనుటకు గూడ సెక్షనులు 18 (1), 19, 20, 22, 23, 24 ప్రకారం పార్టీలకు అవకాశ మివ్వబడి యుండెను సివిల్ ప్రొసీజరుకోడు 100 సెక్షను (1 సబుసెక్షనులో పేర్కొనబడిన కారణాలకై హైకోర్టువరకు రెండో అపీలు దాఖలుచేయుటకు యీ సవరణ అవకాశమిచ్చుచున్నది. సవరణ చట్టం 27-10-1939 నుండి అమలుజరుగునట్లు నిర్ణయింపబడెను.

కొన్ని వార్తాపత్రికలు చాలా కాగితం తీసుకొని చాటుకుండా అమ్ముకుంటున్నాయి. పత్రికల ప్రచారసంఖ్యనుబట్టి కోటా నిర్ణయించబడెను. తరువాత ఇది సరిగా జరుగలేదని ప్రభుత్వము గమనించి, జరిగినట్లనే ఆడిట్ సంఖ్యలను పంపగోరిరి. 10 టన్నులలోపువారు వారికి ఇబ్బందులున్నవి. వారికివిషయమై మినహాయింపునిచ్చు విషయము సానుభూతితో పరిశీలించుము. ధరలనిర్ణయ విషయమై నిలువలేక మిలిటరీకి కొనవలసి వచ్చింది. కెనడాలో ఎనుమతి అయినప్పటికు వచ్చినవెంటనే యీ ఇబ్బంది తొలగునని తలుస్తాను.

బెంగాలులో దుర్భర క్షామము

సహాయమునకై మహిళా సంఘ విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 18:—

అ. భా. మహిళాసభయొక్క కలకత్తా శాఖవారు నేడీక్రింది విజ్ఞప్తినము గావించిరి:—

బెంగాలులో దుర్భరమగు క్షామము చెలరేగుచుండుటచే లక్షోపలక్షల ప్రజలు అందును ముఖ్యముగా స్త్రీలు పిల్లలు దురవస్థల పాలగుచున్నారు. వీరిగతి విషయమై ఆదుర్దా నానాటికి హెచ్చుచున్నది. ఆకలిబాధలకును, శీతాతపములకును తాళజాలక వందలకొలది స్త్రీలు పిల్లలు కలకత్తా వీధులలో చచ్చిపోవుచున్నారు.

వీధులనుండి శవములను తీసివేయుటకు జరిగిన యేర్పాట్ల విషయమై యిటీవల కలకత్తా పోలీసు కమిషనరు ప్రకటనలు గావించియున్నాడు. వీధులలో తిరుగులాడుచున్న పిల్లల సంఖ్య చాల హెచ్చినదనినూడ ఆయన తెలిపియున్నాడు. భరింపజాలక పోవుటవల్ల వీరిలో చాలా మందిని తల్లి దండ్రులే వదలిపెట్టిరి. క్రొత్తగా నుదయించిన ఈ సాంఘిక సమస్య విషయమై ప్రజలు శ్రద్ధవహింపవలసియున్నది. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు మాసములలో స్థితిగతు లింతకంటె దుర్భరమగునని ఆహారశాఖ మంత్రిగూడ చెప్పియున్నాడు.

సహాయమునకై విజ్ఞప్తి

సహాయము చేయగల వారందరు క్షామ నివారణ కార్యములకు తోడ్పడవలెను. నగరమునందలి వివిధవాడ్డులలోను అన్నము, బట్టలు పంచిపెట్టుటకై సంఘమువారు కేంద్రముల నేర్పరుపదలచుచున్నారు. నిలువ నీడలేని స్త్రీలకు, పిల్లలకు యిదివరకే ఒక శరణాలయమును సభవారు స్థాపించిరి. వదలివేయబడిన పిల్లలను సంపన్నులు పెంచుకొనవలెను. లేదా ద్రవ్యసహాయముచేసి అనాథ శరణాలయములలో ఈ పిల్లల పోషణకు తోడ్పడవలెను. (అ. ప్రె.)

తిండిలేని రోగులకు ఆస్పత్రులలో చికిత్స

కలకత్తా, ఆగస్టు 18:—

ఈనెల 15 వ తేదీరాత్రి మొదలు నేటి వరకున్ను కలకత్తాలో తిండిలేనందున జబ్బుపడినవారిని 127 మందిని చికిత్సనిమిత్తం ఆసుపత్రులలో చేర్చారు. వీరిలో 86 మంది స్త్రీలున్ను చాలామంది బిడ్డలున్నకూడా వున్నారు. వీరిలో 12 మంది ఆసుపత్రులలో చనిపోయారు.

కలకత్తా నగరంలో తిండిలేకపోవడం వల్ల జబ్బుపడినవారిని నిన్నను రాత్రి 1 గంటవరకు 91 మందిని చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు పంపారు. ఆసుపత్రులలో వున్నవారిలో యిద్దరిని యిళ్లకు పంపేశారు. ఈ 91 మందిలోను 9 మంది ఆసుపత్రులలో చనిపోయారు.

మొత్తం 256 మందిలోబు 21 మంది చనిపోయారు

ఈవారాళ (18 వ తేదీ) కలకత్తాలో మళ్లీ 129 మందిని ఆసుపత్రులలోకి చేర్చారు. 15 వ తేదీనుంచి ఈ నెల యీవారాళ సాయంకాలం వరకున్ను మొత్తం 256 మందిని చేర్చబడిరి. వీరిలో 21 మంది ఆసుపత్రులలో చనిపోయారు.

నిరాధారులకు ప్రత్యేకవసతి

కలకత్తా, ఆగస్టు 18:—

ఇటీవల చేయబడిన నిరాధారుల అర్డినెన్సు ప్రకారం గత రెండు వారాలలోను కలకత్తా నగరంలో పోలీసువారు 700 మందిని స్వేచ్ఛలు మేజస్ట్రేటువద్దకు తీసుకొని వెళ్లారు. వీరు నిరాధారులని మేజస్ట్రేటు నిర్ధారణ చేసినందున వీరి నందరిని వీరికోసం యేర్పరచబడిన ప్రత్యేక వసతిగృహంలో వుంచారు. ఈవారాళ 50 మందిని తీసుకొని వెళ్లారు. వీరిలో 21 మందిని నిరాధారులు కారని మేజస్ట్రేటు నిశ్చయించినందున వారిని వదిలేశారు. తక్కిన 32 మందిని ప్రత్యేక వసతిగృహంలో వుంచారు. ఇప్పుడు యీ వసతి గృహంలో మొత్తం 694 మంది వున్నారు.

రిజర్వు

కర్నూలులో రేషనింగుకై ఏర్పాటులు

ధాన్యంవంపకం సందర్భములో ఒకస్త్రీకి దెబ్బలు

(మా విలేఖరులవద్దనుండి)

కర్నూలు, ఆగస్టు 16:—కర్నూలులో రేషనింగుప్రవేశపెట్టుటకు పూర్వము, యింతకుపూర్వం మున్సిపాలిటివారు తీసివేసిన లెక్కలు సరిగాలేనందున పట్టణమంతయు యీ నెల 22 వ తేదినాడు నెలకు రూ 100/- ల కంటే యెక్కువ లేకపు తీయువారందరు వివిధ ప్రాంతములలో తిరిగి లెక్కలు తీయుచురు యీ విషయమై జిల్లా కలెక్టరుగారు దేశరక్షణ నిబంధనల 116, 117, 118 సెక్షన్ల క్రింద ఒక ఉత్తరువువేయుచు ప్రతియింటిలో యెంతధాన్యమున్నది, వారు మామూలుగా తిను ఆహారమునకు కావలసిన ధాన్యములు, యింటిలోనుండువారిసంఖ్య, మొదలగు వివరములను లెక్కలు తీయుటకు వచ్చు అధికారికి తెలుపవలసియున్నది.

ధాన్యంస్టాక్ ఏర్పాటులు

ప్రస్తుతం పట్టణమునకు కావలసిన ఆహార వస్తువులు వచ్చుచున్నప్పటికిన్ని ప్రజలు కొనకలిగినంత సరకు వారికి యివ్వబడనందున ఆహారవస్తువులకై ప్రాకులాడెడము మామూలు మోస్తరుగానే యున్నది. యీ వారము రోజులనుండి కర్నూలు హోల్‌సేల్ కో ఆపరేటివు స్టోర్సు వారిచే యేర్పాటు చేయబడిన డిపోలలో ప్రతినిత్యము 55 బస్తాల జొన్నలుగాని సజ్జలుగాని సరఫరాచేయుచున్నారు. ఇవిగాక సదరు డిపోలలో 22 బస్తాలబియ్యముకూడ విక్రయించుచున్నారు. యింతేయుగాక హనుమాన్ కో ఆపరేటివు స్టోర్సులో మెంబర్లు కున్న మరి యితర ప్రభుత్వ నౌకర్లకున్న బియ్యము అమ్మబడుచున్నవి. యీ యేర్పాటులన్నియున్నప్పటికిన్ని ప్రతిబుధ, శనివారము రోజులలో హనుమాన్ కో ఆపరేటివుస్టోర్సు దగ్గర మెంబర్లు కానివారలకు బియ్యము యిచ్చునపుడు సుమారు 300 లేక 400 ప్రజలు వచ్చుచున్నారు.

ప్రజలపై దౌర్జన్యం జరపరాదను సూచన

మొన్న శనివారంనాడు సాయంత్రం 8 నుండి రాత్రి 8 గంటలవరకు 30 బస్తాలధాన్యము విక్రయించనప్పటికిన్ని యింకను ప్రజలు వచ్చుచునేయుండిరి. జిల్లాకలెక్టరు శ్రీ యం. శేషాద్రిగారు మొన్నటిదినం హనుమాన్ కో ఆపరేటివు స్టోర్సుకు వచ్చి స్వయముగా తనిఖీచేసిరి. యీ దినం మా విలేఖరికూడ డిప్యూటీకలెక్టరు రెంటెండెంటుగారిని కలుసుకొని ప్రజల రక్షణకొరకై పోలీసుబందోబస్తు డిపోల దగ్గర ఎక్కువచేసి వారుప్రజలను కొరడాలతో కొట్టుట, తిట్టుట మొదలగునవి మానకొనవలెనని తెలిపెను. యీ దినం వారు స్వయముగావచ్చి డిపోలను చూచెదనని తెలిపిరి.

స్త్రీకిగాయాలు

నిన్నటిదినం బుధవారంపేటలో నున్న డిపోదగ్గర బియ్యముకొరకై వచ్చియుండిన సుంకలమ్మ అను 22 సంవత్సరాలు వయస్సుగల స్త్రీ కడుపుబ్బలు తిని తీవ్రగాయాలకు పాలై ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుచున్నది.

హౌసింగ్‌సొసైటీలో బియ్యంఅలజడి తగ్గింది

ఆగస్టు 16:—ఇచ్చటి కో-ఆపరేటివ్ స్టోర్సువారికి రావలసియుండిన కోటా బియ్యము వచ్చినది. రూపాయికి 8½ పౌండంతున స్టోర్సుయందునను, తాలూకా కచేరియందునను విక్రయించుచున్నారు. బియ్యపు అలజడి కొంతవరకు తగ్గినది.

ఈ పట్టణమున రేషనింగు అమలు జరుపుటకుగాను మునిసిపల్ అధికారులు జనాభా లెక్కలను గ్రాసికొని పోవుచున్నారు.

స్టాండర్డు గుడ్డ

మిల్లు స్టాండర్డుబట్టల దుకాణములు రెండు తెరువబడినవి. ఇందున అన్నియును కేవలము తెల్లబట్టలు చీరలు మొదలగు రంగుబట్టలు సహితము త్వరలో వచ్చులాగున తెలియుచున్నది.

గత నాలుగైదురోజులుగా ఎండలు తీవ్రముగా కాయుచున్నవి. ఇంతవరకును పైర్లు బాగుగా నున్నవి. వర్షము ఒకవారములోపల రానిచో పైర్లు ఎండిపోవునని రైతులు ఆందోళనపడుచున్నారు.

తాడేపల్లిగూడానికి కొత్తగోలు అఫీసరు కార్యాలయం మార్పు

ఆగస్టు 17:—తాడేపల్లిగూడెం గ్రేయిను పరిచ్ఛేదపు ఆఫీసు ఆకస్మికముగా యేలూరు నకు బెజవాడకు మార్చబడెను. ఆఫీసు సిబ్బందీ యావత్తూ కుటుంబములతో బెజవాడ చేరునున్న వారమురోజులలోనే తిరిగి ఆఫీసు తాడేపల్లిగూడెం మార్చబడినట్లు తెలిగ్రామములు వచ్చుటచేత సదరుబీలు అందరూ మరల వచ్చివేయకొనిరి. ప్రె. ఐ. బి. శేషగిరిరావు నాయుడుగారు గ్రేయిన్ పరిచ్ఛేదపు ఆఫీసరుగా పనిచేయుచున్నారు.

రాయలసీమవాసుల కర్తవ్యం

క్షామబాధ నివారణకై సహాయపడవలెను

పత్తికొండవాస్తవ్యులు శ్రీ వనం శంకరశర్మగారు ఇటు వ్రాయుచున్నారు:—

క్షామపీడితులైన మన రాయలసీమవాసుల సహాయార్థము, ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీ విజయనగరం మహారాజకుమార్ సర్ విజయారావుగారు ఆంధ్రదేశమంతయు తిరిగి సుమారు 80,000 రూపాయలవరకు వసూలు జేసినట్లు పత్రికలలో చూచుచున్నాము.

శ్రీ సర్ విజయారావుగారు సేకరించిన ఈ మహోపకారము, రాయలసీమ వాసులెన్నడును మరువజాలరు. అయితే నాదొకమనవి తెల్పుచున్నాను. ఏమన మన రాయలసీమలోనే కరువుయేర్పడినది. ఈ సీమలోనే ఫ్యామిన్ పనులు జరుగుచున్నవి. మన బీదప్రజలే కరువుబాధ నొందుచున్నారు. ఇందులో కరువు బీదలను బాధించునుగాని ధనవంతులను యేమినేయజాలదు. మన రాయలసీమలో ధనవంతులనేకులున్నారు. బీదలను రక్షించునంతటి సామర్థ్యముగలవారుగా నున్నారు. బాధలందు 2, 3 సంవత్సరములుగా కరువు యేర్పడినందున ధాన్యములేదని జెప్పుచున్నారు. కాని, భూదేవకు గల్గినవారము మన ము. మన తోడి సోదరులకు తిండి పెట్టలేని స్థితి లోనున్నామా, లేమా యోచించుకొనుచు పరులతో లేక యేదూరదేశవాసులతో సహాయముచేయుచున్న కొన్ని పాటులు జెప్పి మనము తప్పించుకొనవచ్చునేమోగాని మన వారలకు పరదేశవాసులు సహాయము నేయుచుండ మన మూరకుండుట సమంజసమా మన ఇంటిపక్కన యెదురున, నివసించున్న మన సోదరసోదరీమణులు బాల, వృద్ధ, కుంటి, చెవుటి, కురూపులు అన్నమో రామచంద్రా యని ఏడ్చుచుండ్రిమన మాధ్యవలు వినుచు సహింప ధర్మమా?

ప్రభుత్వము వారు సాధ్యమయినంత వరకు డబ్బును వాజలి అనేక లక్షలకొలది ప్రజలను కరవుబారి నుండి తొలగించుటకు పనులు గల్పించి రక్షించుచున్నారు— ధాన్యమును సప్లయి చేయుచున్నారు. కాని, కడుపారతిండియనుట లేదను ధ్వనిమాత్రము తగ్గలేదు—ఈధ్వని తగ్గు విధానమును సోదరులారా ధన ధాన్య వస్త్రములచేత బీదలను పోషింపుడు. ప్రతివారును ఇయ్యది నాకుటుంబ పోషణమనియు నా బాధ్యతయనియు తలంచి ఉదారభావముచేతనైనకొలది మీరును మీస్నేహితులను కలిసి ప్రతిగ్రామములలో సంఘములను నెలకొల్పి నిధిని సమకూర్చి విరామములేకుండా ప్రచారముసల్పి వనూలైన ధనధాన్యవస్త్రములను ఆంధ్రపత్రికలో ప్రకటనజేసి ఆంధ్రపత్రికా కార్యాలయమునగల రాయలసీమ క్షామనిధికిపంపి బీదప్రజలను రక్షించుపుణ్యమును సంపాదించి కీర్తిని బొందుదురుగాకయని వేడుచున్నాను.

క్షామనిధికి ఉయ్యూరు పుగరుమిల్లువారి విరాళం

ఉయ్యూరు, ఆగస్టు 17:—

ఉయ్యూరు పుగరుమిల్లు పాలకవర్గము వారగు కె. సి. పి. కంపెనీ డైరెక్టర్లు శ్రీ చల్లపల్లి రాజావారి అధ్యక్షతన సమావేశమై రాయలసీమ క్షామపరిహారనిధికి రెండు వేల రూపాయలు విరాళము మంజూరుచేసినారు. శ్రీ చల్లపల్లి రాజావారును శ్రీ ఆదుసుమల్లి గోపాలకృష్ణయ్యగారును ఈ నిర్ణయానికి ముఖ్యకారకులు, త్వరలో సర్ విజయగారికి చెక్కు బంపబడును.

కర్నూలులో సహకారశాఖ రిజిస్ట్రారు

కర్నూలు, ఆగస్టు 17:—

మదరాసు రాష్ట్రసహకార సంఘముల రిజిస్ట్రారుగారగు శ్రీ డబ్ల్యు. ఆర్. యస్. సత్యనారాయణ ఐ. సి. యస్. గారు నిన్నటి దినము కర్నూలులో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకును తనిఖీచేసి చేనేత పారిశ్రామిక సంఘములకు యివ్వబడుచున్న అప్పులకు నూటికి రూ. 5/- నుండి కడ్డిని 4½ తగ్గించవలసినదనియు, ఫిక్సెడు డిపాజిట్టులపై యిచ్చు వడ్డీ రేటులను కూడ తగ్గించవలసిన దనియు ఈ తీర్మానములు చేసిరి.

రాష్ట్రసహకారసంఘముల రిజిస్ట్రారు శ్రీ డబ్ల్యు. ఆర్. యస్. సత్యనారాయణ గౌరవార్థము కర్నూలు కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు పట్టి. కేశవరావుగారు ఒక అల్పాహార విందుచేసిరి. పట్టణములో నున్న వివిధ సహకార సంఘ ప్రతినిధులు, ప్రభుత్వోద్యోగులు పలువురు వచ్చియుండిరి.

తెనాలి రాజకీయఖైదీల విడుదల

తెనాలి, ఆగస్టు 18:—

అలీగారు క్యాంపు జైలునుండి తమ శిక్షాకాలమును గడపికొని విడుదల గావబడిన శ్రీ రూపాకుల రామకృష్ణయ్య, శ్రీ ఆలపాటి నాగభూషణం, శ్రీ అయిలంపూడి అంజయ్య, శ్రీ ఉయ్యూరు వెంకటరామయ్యగార్లు నిన్నటిరోజున తెనాలికి వచ్చి వారి స్వగ్రామములకు వెళ్లిరి.

అనుమతిలేనిది ధాన్యం విక్రయింపరాదు

వెనుకొండ సబ్ కలెక్టరు ఉత్తరువు

(మా విలేఖరులవద్దనుండి)

వెనుకొండ, ఆగస్టు 17:—

ఈ డివిజన్‌యందు గడచిన మేనెలయందు, వర్షములు కొన్ని చెలువులకు తీరత నీరు వచ్చియుండినందున, భావులక్రింద రాగి, జొన్నలు, వాటియుండిరి. తరువాత వర్షమేరానందువల్ల భావులక్రింద పెట్టబడిన పంటమాత్రము, కోయబడుచున్నవి. ఈ పంటకూడా తృప్తికరముగా లేదు.

సబ్‌కలెక్టరుగారి యుత్తర్వు

ఈ డివిజన్ సబ్‌కలెక్టరు శ్రీ వి. యస్ వాయర్ ఐ. సి. యస్. గారు, యీ క్రింది యుత్తర్వు చేసియున్నారు. "రైతులు, తమ పంటలనుకోసి, బాగుచేసినపిదప తమ స్వాధీనమందున్న ధాన్యములను, రివిన్యూ యిన్స్పెక్టరుగారి హోదాచే తక్కువకాకుండ రివిన్యూయుద్యోగస్థుని, వ్రాతిమూలకమైన యుత్తర్వులేనిదీ విక్రయించరాదు. యుపయోగించరాదు" అని వైయుత్తర్వు రైతులు, తమకు యెకుక్కువ గాయున్న ధాన్యము (అనగా కుటుంబమునకుగాను దుంచుకొని మిగిలిన ధాన్యము) కన యిచ్చును వచ్చిన వర్తకులకి అమ్మక, కనకు సమీపమున నున్న బీదల ధాన్యము డిపోకు అమ్మవలెనను ఉద్దేశముతో చేయబడినదని సబు కలెక్టరువారు తెల్పిరి.

వవుక ధరల డిపోలు

ఈ డివిజనుయందు 70 "చౌక ధరల డిపోలు" పనిచేయుచున్నవి. ప్రతి డిపోలోనున్ను, పరిసర గ్రామములకు, ఆహార ధాన్యములు చౌక ధరలకు, ప్రతి మనిషికి ధాన్యం 1 రూపాయకు వారమున కొకసారి యివ్వబడుచున్నది. అప్పుడప్పుడు ఈ డిపోలకు సంబంధించిన మెంబర్లు, పరిసరగ్రామములకు వెళ్లి అచ్చట యున్న ఎక్కువ ధాన్యమును, ఆ గ్రామవాసులకు, అక్కడనే చౌక ధరలకు విక్రయించుచున్నారు. రాగులు, జొన్నలు, సజ్జలు, రూపాయకు 4½ సేర్లుయున్ను, బియ్యము 3½ సేర్లు, డిప్లోగాలు 3 సేర్లు యున్ను, అమ్మబడుచున్నవి.

రాష్ట్ర గ్రంథాలయసంఘాధ్యక్షుని సంచార కార్యక్రమం

తెనాలి, ఆగస్టు 17:—

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారు ఈ క్రింది ప్రదేశములలో పర్యటన చేసెదరని గ్రంథాలయసంఘకార్యదర్శి వ్రాయుచున్నారు:—

21-8-43 గోవాడలో శ్రీ రాజరాజేంద్ర గ్రంథాలయ రజతోత్సవము. 22-8-43 అమృతలూరు 23-8-43 గోవాడలో తెనాలితాలూకా గ్రంథాలయసంఘ సమావేశమున నుపన్యసించుట. 24-8-43 కురిమెళ్లలో బహిరంగసభ. 25-8-43 రేపల్లెలో శ్రీ కన్యకాపరమేశ్వరీ గ్రంథాలయవార్షికోత్సవము. 26-8-43 ఈగుపల్లి 27-8-43 ఉదయము— కూచినపూడిపాయంత్రము చేళ్లపూడి. 28-8-43 ఉదయము— పేటేరు సాయంత్రం పల్లెకోన. 29 8-43 ఉదయం—నూలేపల్లి సాయంత్రం, కోడిపురము. 30-8-43 ఉదయం—భట్టిప్రోలు మధ్యాహ్నం 3 గంటలకు తెనాలిసంస్కృత కళాశాలలో గుంటూరుజిల్లా గ్రంథాలయ సేవకుల యిష్టాగోష్ఠి సాయంత్రం తెనాలిలో బహిరంగసభ.

గుంటూరు పోస్టలుగుమాస్తా అరెస్టు

గుంటూరు, ఆగస్టు 18:—

శ్రీయుత సర్వభట్లు, తత్కాలిక పోస్టుగుమస్తా మొన్న పోలీసు వారిచే అరెస్టు చేయబడి రిమాండులో వుంచబడెను. ఇతనిపైన మోపిన నేర మేమన, మనియార్డరులు గ్రాసి, అందులో వ్రాయబడిన మొత్తమును, లెక్కలలో వ్రాయక, ఆ సొమ్ము తన స్వాధీనములో యుంచుకొని, దుర్వినియోగము చేసినాడట. పోలీసువారు కేసు విచారణ చేయుచున్నారు.

శ్రీ తాడేపల్లి వెంకటదాధాకృష్ణమూర్తిగారి అరెస్టు

తెనాలి, ఆగస్టు 18:—

రేపల్లె తాలూకా చెరుకుపల్లి రిజిస్ట్రారు ఆఫీసు తనలెట్టిన కేసులో ముద్దాయిగా చేర్చబడి నాటినుండి నేటివరకు కనుపించక పరారీలో నున్న శ్రీ తాడేపల్లి వెంకట రాధాకృష్ణమూర్తిగారిని మహాన్ పూనులు అరెస్టుగావించి నిన్నటిరోజున తెనాలికి తీసికొనివచ్చిరి.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

వుయ్యూరు

ఆగస్టు 17:— యీ రోజు వుదయము వుయ్యూరులోని మంచినీళ్ల బావిలో ఒక స్త్రీ శవము కుళ్లిపైకి తేలియున్నది. పూరందరు ఆ బావినుండి నీళ్లు తెచ్చుట మాని మరొక బావికి వెళ్లుచున్నారు. మరణించినది. యీ వూరిలోని మేదర స్త్రీ అని కొందరంటున్నారు. యింకా పోలీసు విచారణ గావలేదు.

భీమవరం

ఆగస్టు 15:—గత సంవత్సరంలో డిప్యూటీ కలెక్టరుగారైన శ్రీ చల్లారావుగారిచే స్థాపింపబడిన జూపూడి గంగయ్య మెమోరియల్ స్కూలుకు డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ అనుమతి యిచ్చినట్లు ఆర్డర్లువచ్చినవి. సదరు స్కూలుకు 50 వేల రూపాయలవరకు నిధినిస్తూ శ్రీ జూపూడి కేశవరావు జమీందారుగారు ఒక కమిటీని నియమించి ఆ ఆస్తులను వారి పేర రిజిష్టరీ చేసినారు. ఇప్పటికి పురములో 26 సంవత్సరముల కాలముక్రిందట స్థాపించిన స్థానికమిషన్ స్కూలు ఉండగా ప్రథమదర్జా గవర్నమెంటువారి అనుమతి పొందిన హైస్కూలు నిమిత్తం యిదియే.

తాడేపల్లిగూడెం

ఆగస్టు 17.—యీ గ్రామములో కట్టా సుబ్బమ్మయింటిలో జరిగిన కేసు సందర్భములో తాడేపల్లిగూడెంపోలీసువారు 1. దొడ్డి వెంకయ్య (తాడేపల్లిగూడెం), 2. రామదాసు (జువ్వలపాలెం), 3. వెంకట్రాజు (రాయలం), అను వార్లను అనుమానముమీద అరెస్టుచేసి రిమాండునందుంచిరి.

గతరాత్రి సుమారు ఒంటిగంటకు యీ గ్రామములోని తూర్పుపేటలో అలివేలు తమ్మయ్యయింటికి నిప్పంటుకొని ఆ చుట్టు పట్లనున్న సుమారు 8 యిళ్లు పరకలాయి ప్రేతి అయినవి. నిద్రావస్థలోనున్న ఆయిళ్ల వారందరు సిల్లలతో అతికష్టముమీద ప్రాణం దక్కించుకొని యివతలబడిరి. పోలీసువారు పరియాప్తు చేయుచున్నారు.

పెద్దాపురం

ఆగస్టు 17:—నిన్న సాయంకాలము స్థానిక కోఆపరేటివు అర్బన్ బ్యాంకు ప్రెసిడెంటు శ్రీ సుప్పన చినఅంకయ్యగారు శ్రీ కంఠంపాటి నలతతిరావుగారి (జిల్లా కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకు వైస్‌ప్రసిడెంటు) అధ్యక్షతను కొప్ప పథను ఏర్పాటుచేసిరి. పథకు రావుసాహేబు కె. సుబ్రహ్మణ్యం నాయుడు (సహకార జాయింటు రిజిస్ట్రారు మద్రాసు) వారును రాజమండ్రి రిజిస్ట్రారు రామారావు నాయుడుగారు వచ్చిరి. యీ గ్రామములో సహకారసంస్థలు బాగుగా కుదిల్లుచున్నవనియు, బ్యాంకును, దేవాంగసంఘ స్టోర్సును వృద్ధిపొందించుటకు తగు ఏర్పాటులు చేసిరి. ప్రస్తుతములోవున్న స్టోర్సు కాక మరి రెండు స్టోర్సు (రామారావుపేట, బజారులోను) పెట్టుటకు నిర్ధారణజేసిరి.

అఖిలభారత వాతావరణం

పూనా, ఆగస్టు 19:—

(1) అత్యధిక (2) అల్పోష్ణస్థితులు (3) గడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు ఆగస్టు 15 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దిగువప్రకటింపబడియున్నవి.

	(1)	(2)	(3)
అలహాబాదు	88	88	0
బొంబాయి	85	77	0 1
కలకత్తా	91	81	0
కాన్పూరు	86	77	0.1
గబకం	92	76	0 4
డార్జిలింగ్	65	56	1.2
ఢిల్లీ	91	76	0.4
డేరా దన్	77	71	1.1
జబల్‌పూర్	93	80	0
కరాచి	88	75	0
లాహోరు	99	63	0
లక్నో	85	77	0 1
మదరాసు	94	76	—
నాగపూరు	92	75	—
పాట్నా	85	78	0 1
పెషావరు	100	79	0
షిలాంగ్	72	61	0.8
సిమ్లా	65	59	0.7

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 19:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)		
గ్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం		
,, ,, ,,	82-0-0	82-10-0
,, బజారుధర ,,	84-8-0	86-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం		స్టాకులేదు
ఎక్స్‌పెల్లర్	160-0-0	
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	15-6-9	
ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-పరకం	190-0-0	

చక్కెర

కాన్పూరు	43-15-8	46-5-9

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్సిక్ మేనేజరు, ముద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకువెళ్లి మీకికలభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం. ఏ. రజిక్ కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణముగలిగినది" వైద్యపండిత ఎ. డి. శర్మ ప్యాట్నా. "దీనికి సరియైనమందు లోకములో వేరేలేదు." "హకీమ్ ఎ.ఎచ్. ఖాన్ జహాంగిర్ బాద్" అశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

గ్యారంటీ:

ఈ మందునే మీకు గుణము గలుగునో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసుచేయుచున్నారు.

నేను సివిల్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడనుగాను, చెడునడతలనే రాత్రులయందు యింద్రియస్కలనమై తుదకు పుంస్త్వమునూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియున్నను గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒకమహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను అతనికి నా దేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక చుందును, పై పూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు చెందులుపెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్తయౌవనము గలిగెంది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనశక్తి కలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీప్రకటనచేస్తాను. పుంస్త్వమును గోలుపోయి, వేలకొలది రూపాయలు ఖర్చుచేసి, గుణముపొందనివారీ ఔషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ అర్డరులతో ఆడ్వాన్సు పంపవలెను. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ప్రశంసాలేఖ

కర్నెల్ బి. హెచ్. భార్డా ఐ.ఎం.ఎస్. రాణాఘాట్, (అస్సాం).

యిట్లా వ్రాశారు:—

సంసారసుఖం అనుభవింపలేని వారికి నేను దీనిని శిఫార్సు చేయుచున్నాను. ఈ ఔషధాలు మానవ శరీరంమీద విభ్యుచ్ఛక్తివలె అద్భుతంగా పనిచేయును. నేను యెన్నో విదేశ ఔషధాలను నా రోగులకు వాడాను. కాని ప్రయోజనం లేకపోయింది. నా కనులు ఇండియాలోతయారు చేయబడిన ఔషధాలపై నమ్మకము లేదు. కానీ ఈ మందులు మాత్రం నమ్మకం పుట్టించినవి.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/8/- పై పూతకు ఉపయోగించు తైలము రు. 4/-

వివరములకు, Manager,

DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA,
Dist. GURDASPUR, **PUNJAB.**

దరుల్ - షాఫా గాలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

జపానుకొక ఫిరంగిగుండు

ఇది వివిధాంగాలుగల యుద్ధం. తుపాకులూ, టాంకులూ, విమానాలూ, నౌకలూ దేశరక్షణకు ప్రత్యక్ష సాధనాలు. విశ్వాసమూ, దీక్షా, పౌరుషమూ అంతగా ప్రత్యక్ష సాధనాలు కానప్పటికీ, వీటిప్రాముఖ్య మేమాత్రమూ తక్కువకాదు.

ఖారరక్షణకుగాను సైనికశాఖ లెంత వస్తుసామగ్రి అయినా కావాలి. ట్రక్కులూ, రేడియోలూ, గుర్రాలూ, ఉక్కూ, రంగులూ, చివరకు సబ్బూ, టూత్ పేస్టూ వారి కవసరం. మనం రోజూ బజారులో కొనే వస్తువులే వారికీ కావాలి. వస్తువులు కొనటంలో మనం మనదేశరక్షణశాఖకు అడ్డం తగలరాదు. అన్నివస్తువులూ కావాలనుకొని అత్యవసరమైనగెలుపులేకుండా చేసుకొనేకంటే, మనం కొన్నివస్తువులు లేకుండానే జరుపుకుందాం.

ఇదే సర్వవ్యాపక యుద్ధమంటే! దీనితత్వం మన శత్రువు లెంతదాగా గ్రహించారో మనమంత గ్రహించలేకుండా ఉన్నాం. మనం వారిని సమగ్రప్రయత్నంతో ప్రతిఘటించుచున్నామనిజపానీయులకు తెలియనివ్వండి. మనప్రయత్నంతోటీ, డబ్బుతోటీ జపానీయుల హృదయకుహరాలలోకి ఫిరంగిగుండ్లు పేల్చగలుగుతాము.

డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికేట్లు
...రకడిఫెన్స్ లోన్స్

నర్తిఫికేట్లు మీసమీపంలో ఉన్న పోస్టాఫీసులో దొరుకును. రూ. 10-లమీద పదిసంవత్సరాలతో రూ. 3/9-లు లాభము.

తప్పు మరేమైనా కానేముందు — కొంచెం యోచించండి

C. P. U. 27 TG.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 19 — 1-0 Xc.

సవరను 1-కి	(బోరు ధర)	51-0-0	
సవరను 1-కి	(చిల్లర ధర)	51-4 0	
పెట్లా బంగారు	(తులం)	70-8-0	
గోల్డు సూపా తులము 1-కి		70-0 0	
సీసువెండి తులము 100-కి	(రెడి)	109 8-0	
వెండి తులం 1-కి		1-1 9	

ధాన్యపు ధరలు

మద్రాసు, ఆగస్టు 19:—

కందిపప్పు (ఆగ్రా) 195		స్టాకులేదు	
పంజాబు సెనగలు 205	32-8-9	33-0-9	
,, సెనగపప్పు 205	40-0-9	40-8-9	
హిందుస్థాన్ సెనగలు 205		స్టాకులేదు	
,, సెనగపప్పు 205		,,	
పత్తాణి	(195 పౌ॥)	29-0-9	
కందులు	(200 పౌ॥)	31-0-9	
ఉద్దులు	(225 పౌ॥)	31-8-9	32-0-9

రక్త—దోషాంతక

రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

6 ఔ॥ ప్యాకెట్టు రూ. 1—4—0
16 ఔ॥ ,, ,, 3—0—0

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.

డెక్కన్ ఆయుర్వేదాశ్రమఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్‌బజారు, హైదరాబాదు (దక్కన్).

బ్రాంచి: ముకరంజాహిరోడు, వరంగల్.

భారతదేశ శాంతిదూత

మహాత్మునికన్న మిన్నఎవడు

రైటానరబిల్ శాస్త్రి ప్రకటన

బొంబాయి, ఆగస్టు 18:—

ప్రపంచశాంతి సమావేశమునకు భారతదేశము మహాత్ముని శాంతిదూతగ పంపవలెనని శ్రీ రైటానర్ బిల్ శ్రీనివాసశాస్త్రిగారు లండన్‌లో ఒక సూచన చేసిరి. ఆ సూచన చోద్యంగాఉందనీ, భారతదేశంలో అధిక సంఖ్యాకులు దాన్ని హర్షించరనీ సర్ చిమన్‌లాల్ సెటల్‌వాడ్‌గారు 'సైమ్సు ఆఫ్ ఇండియా'లో గతవారం వ్రాశారు. దానికి సమాధానంగా రైటానరబిల్ శ్రీనివాసశాస్త్రిగారి రిల్లా వ్రాస్తున్నారు:—

స్వపరభేదమెరుగక, "నాది" అనునది లేక, పరులదికోరక, జగత్తే తనకుటుంబంగా ఎంచుకొన్న మహాత్మునికన్న భారతదేశం శాంతిదూతగ ఉంచ అర్హుడెవడు? మహాత్ముడు సత్యమును స్పష్టముగ చూడగలడు. ఆనవరతమూ సత్యస్వరూపుడగు భగవంతుడెన్నడో తప్ప వరులకన్న వెరువనివాడు. స్తుతులకు తబ్బిబ్బుకాడు. ధనధాన్యాది కానుకలచే కొనబడువాడుకాడు. నిర్బంధములకు చలింపడు. అట్టి మహాత్మునికన్న శాంతిస్థాపన సమాలోచనకంటె మహత్తర కార్యమునకు వేరొక వ్యక్తి ఏడీ? ప్రపంచమంతటనూ మహాత్ముడన్న ఎట్టి భక్తి ప్రపత్తులుగలవో శ్రీ సెటల్వారు గుర్తించలేదు.

విశ్వమానవప్రేమమూర్తి అనీ, శాంతిదూత అనీ దైవాంశసంభూతుడనీ ప్రపంచమంతయూ అతన్ని ప్రశంసిస్తాయి. ప్రపంచశాంతి మానవ సౌభ్రాతృత్వమును సర్వమానవప్రేమ, ఇదియే అతని జీవితసందేశం. అవి తీర్చి రూపురేఖలు దాల్చుచున్నపుడు అతడు వాటికి దూరమెట్లు? ప్రభుత్వమే అతని బంపిన ఆప్రతిష్ఠ అంతయు వారికే దక్కుతుంది వారు అల్లా చెయ్యకపొయ్యినా ఆయన అక్కడ ఉండవలసిందే. ఉత్తములైనవారు అతనిని ఆర్థించి అతను చెప్పింది వింటారు. చిక్కు సమస్యలలో అతని హితవును కోరుతారు. ఇంతకన్న ఉత్తమతర అవకాశము అతనికి చిక్కదు. ఓడిపోతనని చెప్పటకు ఇతరులు ప్రతిష్ఠను భంగకరమనుకుంటారు కాని అతనికి గెలుపోటములు సమానము. శాంతిసమాలోచన కను మహత్తర ముహూర్తము రావలెను కాని శోకతప్తమైన ప్రపంచము అతనిని పిలవకుండ నుండదు. అట్టితరి అతను వెనుకాడునా? అతనిని నాపజాలగలవా లెవరూ?"

ప్రకటన

సుప్రసిద్ధులైనట్టి ఆంధ్రదేశ, పవిత్రవార, భారతీపత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు 18-8-43 నుండి శ్రీ ముండ్లూరి సత్యనారాయణమూర్తిగారి స్థానే శ్రీ కనకమేడల వెంకటసుందరంగారిని మా న్యూస్ ఏజెంటుగా నియమించినాము పిదపకు శ్రీ సత్యనారాయణమూర్తిగారే మా న్యూస్ ఏజెంటుగా నుండుదురు.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఉచితము

ఫ్రెంచి ఆర్టుఫోటోలు

12 సుందర యువతీమణుల ఫోటోలు ఉచితము రు 3 లు. 6 అణా స్టాంపులు పంపినచో శాంపిళ్లు పంపబడును. ఒకడజన్ కొన్నచో రు 2 లకు రీడింగుల ఒక బుడ్డి నూరిజహాన్ బీగం బ్యూటీ క్రీం ఉచితముగా యివ్వబడును. 10 (2-80)

EAST & WEST TRADING Co., P.B. No. 282 (A. Pm.) Lahore.

కాశ్మీర్ దద్దుర్లు అమోఘనివారిణి

సిసిలీయుద్ధ పరిసమాప్తి

మెస్సినా జలసంధివద్ద ఫిరంగి యుద్ధం

లండను, ఆగస్టు 18:—

సిసిలీ యుద్ధపరిసమాప్తిని గురించి ఇటాలియను ప్రభుత్వ విట్లు ప్రకటించెను:— గత 40 దినములనుండియు బ్రిటిషు సేనలతోను అమెరికను సేనలతోను విధివిరామం లేకుండా జర్మను సేనలన్నూ ఇటాలియను సేనలున్నూ పోరాడినవి. ఈ దారుణ యుద్ధం నిన్నటితో ముగిసినది. జర్మను సేనలు ఇటాలియను సేనలుకూడా సిసిలీ యీద్వీపభాగమునకు చేరి అచటినుండి ఇటలీకి కాలాబ్రియను కోస్తాకు చేరినవి. వాలా యుద్ధసామగ్రి కూడా సిసిలీనుండి ఇటలీకి చేర్చబడెను.

మిత్ర దినాలు సేవిల్లా జిల్లాలోని కొన్ని ప్రాంతాల మీదను కాస్ట్రో విల్లారీ మీదను బాంబులు వేసెను. కొంత నష్టము కలిగెను.

ఆవెరికను బ్రిటిషు సైన్యాలు కలిసికొన్నవి

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 18:—

మెస్సీనావద్ద బ్రిటిషు అష్టమ సైన్యమున్నూ అమెరికను సప్తమ సైన్యమున్నూ కలిసికొన్నవి. సిసిలీలో శత్రు ప్రతిఘటనము క్రాంతిగా అంతరించినది.

మెస్సీనా జలసంధివద్ద ఫిరంగిపోరాటం

ఇటలీకిన్ని సిసిలీకిన్ని మధ్యమెస్సీనా జలసంధికలదు. ఇటలీ దక్షిణాగ్రమునుండి శత్రుసేనయున్నూ సిసిలీ ఉత్తరాగ్రమునుండి మిత్రసేనలు సేడు తీవ్రంగా ఫిరంగులను కొట్టెను.

జర్మనుసేనలు వెనుకాడబడుట

నిన్నటిదినమంతయు పారిపోవుచుండిన శత్రుసేనలను అమెరికను సేనలు వెంటాడి శీఘ్రముగా దెబ్బకొట్టుచునే యున్నవి.

మెస్సీనా జలసంధిని చిన్న నావలమీద కాటి శత్రుసేనలు పారిపోవుచుండగా మిత్ర నౌకాసాలు ఆ చిన్న నావలపై బాంబులను పరిపించెను. ఇటలీలోని ఏ కేంద్రములకు ఆశత్రు సేనలు చేరుచున్నవో ఆ ద్వీపమీదను అచటి పట్టణములమీదను కూడా బాంబులు విశేషంగా వేయబడెను.

ఇటలీ దక్షిణాగ్రమందున్న రస్తాలన్నియు చాలా ధ్వంసంచేయబడెను. అందువల్ల జర్మనుసేనలు ఇటలీ పశ్చిమ కోస్తాలోని రెగ్గియోడికాలాబ్రియామీదుగా పారిపోవలసి వచ్చెను. ఇటలీలోని ఏ కేంద్రములకు ఆశత్రుసేనలు చేరుచున్నవో ఆ ద్వీపమీదను అచటి పట్టణములమీదను కూడా బాంబులు విశేషంగా వేయబడెను.

ఇటలీ దక్షిణాగ్రమందున్న రస్తాలన్నియు చాలా ధ్వంసంచేయబడెను. అందువల్ల జర్మనుసేనలు ఇటలీ పశ్చిమ కోస్తాలోని రెగ్గియోడికాలాబ్రియామీదుగా పారిపోవలసి వచ్చెను. మెస్సీనా జలసంధిని శత్రునావలకు బాంబులు మండగా విశేషంగా బాంబులు వేయబడుటవల్ల 806 శత్రు నావలు నాశనము చేయబడెను. కొన్ని ముంచబడెను. మరికొన్ని ధ్వంసం చేయబడెను.

సిసిలీయుద్ధంలో మిత్రసేనలకు సర్వసేనాధిపతియగు ఐసెను హోవరుగారిట్లు చెప్పిరి గత 8 దినములలోను జర్మనుసేనలన్నియు సిసిలీనుండి ఇటలీకి చేర్చబడెను. జర్మనులు పారిపోవుచుండినప్పుడు వారిమీదకు మిత్రసేనలు రాకుండా అరికట్టుటకై ఇటాలియను సేనలు నియమింపబడెను. ఈ ఇటాలియను సేనలు చాలా బాగాపోరాడెను.

అమెరికను సైనికులు విధి విరామ రహితంకుండా వందలకొలది మైళ్లు గుట్టలు మిట్టలు గల ప్రదేశాలగుండా ముందుకు నడచి పోతూ ఉండుటవల్ల వారికాళ్లు అరిగిపోయి పుండ్లయినవి. అందువల్ల వారు ఇప్పుడు ఆస్పత్రులలో ఉన్నారు.

రాష్ట్రరైతుసంఘం కలుపునిధి

బెజవాడ, ఆగస్టు 18:—

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంవారు స్థాపించిన రాయలసీమ కలుపునిధికి ఇప్పటివరకు రూ 7473-1-8 వసూలైనదనియూ, తెగుళ్ల నివారణ కార్యక్రమములకు స్వయమైన మొత్తం పోను రూ 1689-7-2 నిలువ యున్నదనియూ, రొక్కం లేక కొంతబట్ట ధాన్యం సొమ్ములు వసూలైనదనియూ రాష్ట్రరైతు సంఘం కార్యదర్శి తెలుపుచున్నారు.

నాల్గువైపుల దండయాత్ర

(1-వ పేజీ తరువాయి)

గుండలితాలూకు యెంతో పెద్దనావలయందు సైనికులను ఎదిరించగల పెద్ద జర్మను నౌకాదళము యిదట కలదు. హిట్లరు ధైర్యంగా ఉన్నాడు.

డెన్మార్కులోను హాలెండు బెల్జియం దేశాలలోను మొత్తం 2½ లక్షల జర్మను సేన ఉన్నది. కాని యిక్కడి జర్మను సైనికులు చాలమంది కొత్తగా చేర్చుకోబడినవారు వయస్సు మీరిన వారు. ఇటలీ మిత్రసేనకు లున్నూ కలరు ఒకవేళ మిత్రసేనలు హాలెండు బెల్జియం వంటి పల్లపు రాజ్యాలమీదకు దండెత్తి వస్తే అవి సముద్రమట్టంకంటె పల్లపు రాజ్యాలు గనుక కట్టలు తెగకొట్టి సముద్రపునీటిని దేశంలోకి విడిచిపెట్టగలవు. అన్ని జలమయమైన ఆ ప్రదేశాలలోకి మిత్రసేనలు దండెత్తి రాజధానులను హిట్లరు ఆక్రమించుచున్నాడు. 1940 సం॥ లో జర్మను సేనలు యీ రాజ్యాలమీదకు దండెత్తి వచ్చినప్పుడు కూడా యీరీతిగానే సముద్రపునీరు వెలువలుగా విడిచిపెట్టబడినదాని జర్మను సైన్యాన్ని అందువల్ల నిలదొక్కుటకు సౌకర్యములు కలిగెను.

ఫ్రాన్సులో జర్మను బలము

దండయాత్రకు అందు బాటులో ఉన్న యావత్తు కోస్తా ప్రాంతంలో ఫ్రాన్సుకోస్తా యెక్కడగా బందోబస్తు చేయబడియున్నది. ఇటలీ చాలా శ్రేష్ఠమైన జర్మను సేనలు ఫ్రాన్సుకు పంపబడినవి. 16 లక్షలు మొదలు 12½ లక్షలవరకు జర్మను సేన సేడు ఫ్రాన్సులో ఉన్నదని అమెరికా వారి ప్రముఖులు కొందరు అంచనా వేస్తున్నారు. ఫ్రాన్సు దక్షిణభాగంలో మధ్యధరా సముద్రతీరంగల భాగమునుకూడా, ఇటలీ అతివేగంగా జర్మనులచే బందోబస్తు చేయబడుచున్నది. స్పెయినుకు ఫ్రాన్సుకు సరిహద్దులబద్దకూడా చాలా జర్మను సేనలు చేర్చబడియున్నవి.

ఇటలీలో ప్రస్తుతం ఉన్నటువంటి జర్మను సేన 5 లక్షలు ఉంటుంది.

బాల్కాను రాజ్యాలలో జర్మనులు ఉంచగల తమ రిజర్వుసేనను (మూలబలమును) మరుత్తూ చేర్చి ఉంచియున్నారు.

జర్మనీయొక్క ప్రశస్తమైన అత్యంత సుందరమైన పటాలములు (రష్యా యుద్ధంలో కాకుండా) ఇటలీలోను ఫ్రాన్సులోను ఉంచబడినవి. ట్యునీసియా యుద్ధంలోను సిసిలీ యుద్ధంలోను హిట్లరు ఆనవసరంగా పశ్చిమమైనా వస్తుపడకుండా ఈ మూలబలం యావత్తు జాగ్రత్తచేసి ఉంచగలిగాడు. రాబోయే యూరోపు దండయాత్రకోసం దాచి ఉంచాడు.

యూరోపుఖండమునంతను ఒకబ్రహ్మాండమైనకోటగా ఫిరంగులతోను విమానదళములతోను, పైన్యాలతోను హిట్లరు బందోబస్తు చేసికొని యున్నాడు. అది ఎంత అభేద్యమైనదని హిట్లరు అనుచున్నాడో దానిని భేదించవలెననే మిత్రసేనలకు సంకల్పంకూడా అచంచలమైన వజ్ర సంకల్పమైనది.

ఈ వ్యవహార పరిస్థితులన్నీ జూచి వెట్టిగారు మన్నన్నలున్నూ సేడు కలిసి సంప్రతించుకొని ఆలోచించి యూరోపు దండయాత్రకు సన్నాహములను నిర్ణయిస్తున్నారు. ఈ దండయాత్ర కొనసాగించుటవల్ల గత 3 సం॥ లనుండి జరిగిన యుద్ధకథ పూర్తిగా అడ్డతిరుగుతుంది. వెనుకకు తిరిగి తిలక్రిందు అవుతుంది.

రెండు యుద్ధరంగాల ప్రభావము

వెనకటి ఐరోపా సంగ్రామకాలమందు కూడా నిట్టచివర దశలో జర్మనీని ఓడించగల్గుటకు, అటు బాల్కాను రాజ్యాలలో 1918 సం॥ లో ఒక దండయాత్ర ద్వితీయ రంగంగా సాగింపబడుట యేకారణమై యుండెను. నేడు, యీ సంగ్రామంలో ఇటు రష్యను యుద్ధరంగంలో జరిగే యుద్ధం అందు ప్రతిగా ఉండగలదు. ఈ విషయమై క్విబెకు సభలో రూజువెల్టు చర్చించగల్గు అలా నిస్తున్నారు.

ఫ్రాన్సుయొక్క తిరుగుబాటు మనకు తోడ్పడుతుంది

ఫ్రాన్సులోని ప్రజలున్నూ పోలెండు బెల్జియం రాజ్యాలలోని ప్రజలున్నూ మిత్రమండలి దండయాత్రకు ఎదురుచూస్తున్నారు. మిత్రసేనలకు స్వాగతమివ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఆ ప్రజలయొక్క తోడ్పాటు లభిస్తే అచటి జర్మను సేనను వారనగట్టుటకు సులభావకాశము ఏర్పడును. పూర్వ ఫ్రెంచి సెనెటుసభ్యుడుగా నుండిన ఆండ్రూ యూరో సెల్లీ గారు ఒకమాట అన్నారు. "ఫ్రాన్సుమీదకు దండెత్తి వస్తయితే, ప్రపంచానికి ఆశ్చర్యం కలుగజేసే గొప్ప ప్రజావిప్లవం ఫ్రాన్సులోనే కలుగుతుంది" అన్నారు. హాలెండులోను బెల్జియం లోనుకూడ ప్రజాహృదయం అదే పాఠంలో ఉంది. హాలెండులోని జర్మను అధికారం మీద హాలెండుప్రజల తిరుగుబాట్లు ఇటీవల ఎక్కువైనాయి. అందువల్ల ఆదేశమంతా గుట్టడిలోఉన్నట్లు గుట్టడి కట్టడిని జర్మనులు అమలుపరిచారు.

ఇంగ్లాండు వైశత్రు విమాన దాడి

అతిస్వల్ప నష్టము

లండను, ఆగస్టు 18:—

ఇంగ్లాండు మీదికి నిన్న రాత్రి సుమారు 60 శత్రు విమానాలు వచ్చి ఆక్కడక్కడ బాంబులు పడవేసెను. ఏ ఒక లక్ష్యమునైనను తీవ్రముగా బాంబు చేయుటకు శత్రు విమానాలు పూనలేదు. ఇంగ్లాండు యీశాన్యమున 6 స్థలములలోను తూర్పు ఇంగాండులో కొన్ని ప్రాంతాలలోను బాంబులు వేయబడెను. స్వల్ప ఆస్తినష్టము కొందరికి ప్రాణాపాయము కలిగెనని తెలుపబడుచున్నది.

ఫ్రెంచిదాస్య విమోచన సంఘం

గుర్తించు విషయమై అమెరికా ఆలోచన

వాషింగ్టన్, ఆగస్టు 18:—

ఉత్తరాఫ్రికాలో జీరోడీగాలులు ఫ్రెంచి దాస్య విమోచనసంఘము అను పేరు ఏర్పాటుచేసిన తాత్కాలిక ఫ్రెంచి పరాలక వర్గమును న్యాయసమ్మతమైనదిగా పరిగణించుటకు తమ దేశము ఆలోచించుచున్నదని అమెరికా సంయుక్తరాష్ట్ర విదేశాంగ మంత్రియగు కార్డెల్‌హల్ గారు పెల్లడించిరి

ఇటలీనుండి స్విజర్లాండు పోకూడదు

జ్యూరిచ్, ఆగస్టు 18:—

ఇటలీనుండి ఎవ్వరును స్విజర్లాండు పోకుండ ఇటాలియను అధికారులు నిషేధించుచున్నారు. స్విజర్లాండుకు పోవువారి వల్ల ఇటలీలోని స్థితిగతులు ప్రపంచమునకు వెల్లడి కాకుండుటకు గాను ఇట్టి నిషేధమును అమలు పరచియుండవచ్చును. ఇటలీ స్విజర్లాండుల మధ్య టెలిఫోను సంబంధము లేకుండ ఇదివరకే చేసివైచిరి.

గుర్రంమీది ఖుండాంతర ప్రయాణం

బూనసైర్స్, ఆగస్టు 18:—

దక్షిణ అమెరికాలో ఆర్జంటైనులు గొప్ప ఘోస్వామియున్ను విఖ్యాతి ఆశ్రితమున్ను అయిన మార్టిన్ సోలేగారు ఆదేశంనుండి యూరపులో రష్యాదేశంలో మాస్కోనగరానికి గుర్రంమీదనే ప్రయాణం చేయడానికి నిశ్చయించి నిన్న రాత్రి బయలుదేరారు. వీరు 1947 లో మాస్కోనగరమును చేరగలుగుతారు. అప్పటికి యుద్ధం ముగిసి పోవుందని వీరనుకుంటున్నారు.

సోలేగారు 7 గుర్రాలతో బయలుదేరారు. ఆర్జెంటినా, బ్రెజిలు, జేశాలమీదుగా వీరు ప్రయాణం చేస్తారు. నౌకమీద ఎస్పను చేరుతారు. మళ్లీ గుర్రంమీద పోర్చుగలు, స్పెయిను, ఫ్రాన్సు, జర్మనీ దేశాలగుండా ప్రయాణం చేస్తారు.

రోమునుండి అక్షదేశపు నిర్గమనము

మాడ్రిడ్, ఆగస్టు 18:—

రోమునుండి సైన్యములను ఖాళీచేయుటకు చర్యలు ప్రారంభమైనవి. రోమునుండి సైనిక కార్యాలయములను మార్చుటమున్నగు యితర పనులగూడ ప్రారంభమైనవి అని 'యూ' పత్రిక రోమ్ విలేఖరి తెలుపుచున్నాడు.

జర్మనులు అధికారము స్వీకరించుచున్నారు

న్యూయార్కు, ఆగస్టు 18:—

అపెనైన్స పర్వతములకు ఉత్తరమున్న జర్మను సైన్యములు గత 36 గంటలనుండియూ మార్షల్‌లా పరిపాలనమును ఇటాలియనులనుండి తమచేతులలోనికి తీసుకొనుచున్నారని బరన్‌నుండి న్యూయార్కుకు వార్తవచ్చినది. దేశములో శాంతి నెలకొల్పుటకు ఇటలీవారు అశక్తులైనందువల్ల యిట్లు జరిగెనని పరిహద్దునుండి వచ్చినవార్తలవలన తెలియుచున్నది. ఇందుకు అనుమతి తెలుపుటకు గాను మిలన్, కోమో, పెరోనా మేయర్లు ఏకకాలమున రాజీనామా నిచ్చినట్లు గజట్టా పత్రిక తెలుపుచున్నది.

ప్రజలకును పోలీసులకును సంఘర్షణలు

జూరిచ్, ఆగస్టు 18:—

ఇటలీలో శాంతిఏర్పడవలెనని ప్రదర్శనములు గావించుచున్న సివిలియన్ ప్రజలకును ఇటాలియన్ పోలీసు, మిలిటరీదళములకును సంఘర్షణలు జరుగుచున్నవి. త్రోత్తపరిపాలనలో ఫాసిజముక్రింద నున్న స్వాతంత్ర్యము గూడ లేదని ప్రజలు చెప్పుచున్నారు. శాంతికై వారు నిరంతరముగా గగ్గోలుపెట్టుచున్నారు. ప్రతిరోజు యిట్టి ప్రదర్శనములు జరుగుచున్నవి. అనేక యిబ్బందులు పడుచుండుటచే సహనశక్తి గోల్పోయిన జనసమూహములను పోలీసులు అపజాలకున్నారు. వీధులలో పోరాటము, రక్తపాతము కలుగుచు జరుగుచున్నది. అని ఇటాలియను పత్రిక లిబరాస్టాంపా వ్రాయుచున్నది.

అరవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు

మదరాసు, ఆగస్టు 18:—

శ్రీ ఆర్. కోటీశ్వరరావు నాయుడుగారు డిప్యూటీ కలెక్టరు మదరాసు నగరమున అరవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుగా నియమింపబడిరి. వారికోర్టు జార్జిటవునులో నుండును.

స్థానిక వార్తలు

మద్రాసులో వైస్రాయిదంపతులు

మదరాసు, ఆగస్టు 19:—

వైస్రాయి లిన్‌లిత్గోప్రభువు భాగ్యవంతుడు నిన్న మధ్యాహ్నము మదరాసు వచ్చిరి. గవర్నరుగారు సపరివారంగా వారిని సన్మానించిరి. సైనిక నావిక ఉద్యోగులుకూడ వచ్చియుండిరి.

వైస్రాయి దంపతులవెంట వారికుమారై న మార్గరెటు ప్రైవేటు కార్యదర్శి సర్ గిల్బర్టు లెయిసువయిటు మిలిటరీ కార్యదర్శి లేఫ్.కర్నలు టూసుముగార్లు యితర పరివారము వచ్చియుండిరి.

వైస్రాయి గారు నిన్న సాయంకాలం ప్రభుత్వభవనమున ఆర్కాటు ప్రిన్సు పంకటనిరాజా, కాళహస్తీరాజా, డా॥ ఎ. లక్ష్మణస్వామిమదల్యారు సర్ జానుహాలు గార్లకు దర్శనమొసంగి వార్లతో వేరువేరుగ సలభాషించిరి.

వైస్రాయి పతి రాయపేటలో టూపహెచ్ కాంబీను, వైదాపేటలో జె. ఎం. సి. ఏ. కాంబీను, గిండీలో బ్రిన్సుక్లబు చూచిరి.

వైస్రాయి గారు నేడుదయం యీరిసవారికి దర్శనము లొసంగిరి: —

సర్ జార్జిబోనుగారు, సర్ హ్యూహుడు, డి. ఎల్. స్ట్రాతీ, టి. ఆస్టిను, ఎస్. వి. రామమూర్తి, సి. డబ్ల్యు. స్ట్రీట్, ఎల్. బి. గాసను, సర్ సి. ఆర్. రెడ్డి, సర్ పి. టి. రాజను, సర్ రాబర్టు డెనిస్టను, రహీమాలి రాజబహదూరు, కెప్టను జి. టి. ఇ. హోస్వీ, రా. బ., జి. ఎ. నటేశను, జె. నట్టలు, రా. బ., సి. గోపాలమీనను, సర్ జి. హెచ్. హాడ్సను, డి. బ., వి. సుబ్బుగం మదల్యారు, ఎం. ఎం. హెచ్. రసెలు, ఖా. బ. అడంజీ మహమ్మదు కీటు, డి. బ., సి. పి. కరుణాకరమీనను, సి. కాదుబింగం మదల్యారు, డబ్ల్యు. లేదను గార్లు.

అడ్వైజరు మాడుగారు

మదరాసు ప్రభుత్వం అడ్వైజరు సర్ హ్యూహుడుగారు యీ నెల 23 వ తేదీనుండి ఆరువారాలు సెలవుపై పోయెదరు శ్రీ-ఎస్. వి. రామమూర్తిగారు వారిస్థానే పనిచేయుదురు.

ఉద్యోగుల మార్పులు

డిప్టీకలక్టరు కె. వి. వెంకట్రామయ్యగారు విశాఖపట్నంనుండి గుంటూరునకు పి. శివశంకరంగారు గుంటూరునుండి విశాఖపట్నంకు మార్చబడిరి.

రావుసాహెబు ఆర్. సి. దత్తుగారు గోయంబత్తూరునుండి మదరాసు అడిషనలు సివిలు సప్లయిసు డిప్టీకమిషనరుగ ఎల్. సి. గ్రబుగారిస్థానే మార్చబడిరి.

సి. రామచంద్రరావు పంతులుగారు సెలవునుండి రాగానే విశాఖపట్నం ట్రజరీ డిప్టీకలక్టరుగ నియమింపబడిరి. అక్కడున్న పి. డి. విశ్వాసంగారు విశాఖపట్నం డిప్టీకలక్టరుగ మార్చబడిరి. అక్కడున్న పి. కె. సరినఅప్పుగారు గ్రేయను ముపుమెంటు ఆఫీసరుగ నియమింపబడిరి.

టి. డబ్ల్యు. లేనుగారు, మద్రాసు పోలీసు డిప్టీకమిషనరు ట్రాఫికు సెప్టెంబరు 1 నుండి 1 నెల సెలవొసంగబడిరి.

మద్రాసుకు సర్ రామస్వామిగారి ప్రయాణం

ఇండియా ప్రభుత్వం సప్లయిమెంబరు సర్ ఏ. రామస్వామి మొదల్యారుగారు నిన్న సాయంకాలం గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెసులో ఢిల్లీనుంచి బయలుదేరారు. వీరు రేపు 20-వ తేదీ శుక్రవారంనాడు సాయంకాలం మదరాసు వస్తారు.

హెచ్. డి. రాజుగారి విడుదల

దేశరక్షణ చట్టంక్రింద నిర్బంధింపబడిన హెచ్. డి. రాజుగారు మంగళవారము అనారోగ్య కారణమువల్ల మద్రాసు వెలిటన్ని జయంనుండి విడుదలచేయబడిరి.

మిరపకాయలు తీసుకపోరాదు

మదరాసు నగరమునుండి కొలుపలకు ఎవ్వరు గూడా మిరపకాయలు తీసుకపోరాదని మదరాసు కలెక్టరు ఉత్తరువు చేయుచు ఉల్లంఘించువారికి 3 సం॥ల వరకు శిక్ష జరిమానా విధింపబడగలదని ప్రకటించిరి.

అంటువ్యాధుల ప్రమాదం - హెల్తు ఆఫీసరు హెచ్చరిక

కలకత్తా, ఆగస్టు 19:—

కలకత్తా హెల్తుఆఫీసరు యీలాగు వ్రాశారు:—

కలకత్తాలో ధర్మార్థం గంజిపోస్తున్న స్థలాలలో తమకు ఉచితంగా గంజి దొరుకుతుందన్న ఆశవల్ల వేలకొలదిప్రజలు పరిసర గ్రామాలనుంచి కలకత్తానగరానికి వస్తున్నారు. ఈవిషయంలో వెంటనే తగిన జేర్పాటులను చేయకపోతే కలకత్తానగరంలో అంటువ్యాధులుకూడా చాలా అధికం కావడానికి అన్ని అవకాశాలున్నవున్నాయి, అని కలకత్తా కార్పొరేషను హెల్తుఆఫీసరు కార్పొరేషను పబ్లికు హెల్తుకమిటీవారికి హెచ్చరిక తెలుపుచు ఒక రిపోర్టుపంపారు.

పేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వానుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగుభాషనుగల వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతమును పరిశీలించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల పార్శిలు దీమే భద్రంచి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసిన.

ఉచిత సలహా:—

పండిత ఇ. ఎస్. గోపన్

నాడీపరీక్ష నిపుణులు

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.

గుంటూరులో 2 రోజులు: ఆగస్టు 21, 22 తేదీలలో మునిసిపల్ రాధారి బంగాళాయందు

తిరువాలిలో 2 రోజులు: ఆగస్టు 23, 24 తేదీలలో మునిసిపల్ రాధారి బంగాళాయందు

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము, బలము, ధాతుపుష్టి జీవత్వమునకు వుపయోగించుము.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ లిమిటెడ్,

ఎగ్మూరు, — మదరాసు.

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

వైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్: 4241 Grams: "UNIGEN" పోస్టుబాక్సు: 1207.

ఉచితము! ఉచితము!!

ప్రశస్తమైన లివర్ రిస్టువాచీలు స్విజర్లాండులో తయారైనవి.

10 సంవత్సరములు గ్యారంటీ.

రు. 1000 లు పందెము ఆద్భుత పరిశోధన

మ్యాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మ్యాజిక్, మెస్మరిజం వల్ల తయారుచేయబడినది. దీనిని ధరించినవారు ఎటువంటి అసాధ్యకార్యము నైన సులభముగా సాధించగలరు. అది యెటువంటి గండం నుంచైనా తప్పిస్తుంది. దుష్టగ్రహాల బారినుండి తప్పిస్తుంది. విరోధులన్ని సైతం మిత్రులుగా చేస్తుంది. ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగాలలో జయం. పుష్కలంగా ధనాన్ని ఆర్జిస్తారు. చేయేల యిది కేవలం అద్భుతము.

వల రు. 1-15-0. ప్యాకింగు, పోస్టేజీలకు రు. 0-13-0 లు అధికం.

రు. 5-0-0 లకు. 3 రు. 18-0-0 లకు. 12

ఈ ఉంగరాన్ని అందరుకొనేటందుకుగాను మా యేజంట్లకు ఒక నిజమైన చేతిగడియారాన్ని ఉచితంగా యివ్వ నిశ్చయించుకుంటిమి. ఈ గడియారం అందంగా నుండును. 10 సం॥లు గ్యారంటీ యివ్వబడును.

ఒకటి లేక రెండు ఉంగరాలు కొనువారికి పోస్టేజీ ఖర్చులు రు. 0-13-0. అధికము. మూడు ఉంగరాలు కొనువారికి పోస్టేజీ ఉచితము.

మా ఏజెంట్లను ప్రోత్సహించుటకుగాను యీ గడియారాన్ని బహుమతిగా యిస్తున్నాము. గ్యారంటీ చేయబడిన కాలంలో నిలిచిపోయినచో ఉచితంగా, మా స్వంత బాధ్యతపైన బాగుచేయించెదము. E (2-85)

EASTERN ARTS ACCADEMY, A. NO. 233, LAHORE.

కిర్లాస్కర్

చెరుకుమిల్లు

ఎడ్లులతోను, పవర్‌తోను పనిచేయవచ్చును



పని త్వరగాను, శుభ్రంగాను జరుగును.

ప్రతి కిర్లాస్కర్ చెరుకుమిల్లు అన్నివిధాలా శ్రేష్ఠమైనదిగా నుండునట్లు పరీక్షింపబడినది.

KIRLOSKAR BROTHERS, Ltd. KIRLOSKARVADI.

కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్., కిర్లాస్కర్‌వాడి.

ఏజెంట్లు:—ఫ్యాక్టరీ అండ్ కో., మద్రాసు.

రెడ్డి అండ్ కో., తాడిపత్రి.

పోడిమితో సరియైన బిడ్డల ఆహారము

లోపలి పొలుసులు, నక్కెరగాని కంప నక్కరలేదు. చేతి పట్టులు రంగిపడ బాయును. అందుచేత యిది మీరు కావలసిన పట్టి, పోడిమిగల బిడ్డల ఆహారము.

పత్రికలందరివద్ద కొరకును.

ప్రాప్రయిటర్లు ధరలను పెంచలేదు.

Sunshine గ్లాక్సో

సన్‌షైన్ గ్లాక్సో 65

ఇండియాలో అన్ని చోట్లను సరకు బాగా దొరకుచున్నది

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.